నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

బుధవారం | మే 08, 2024 | www.navatelangana.com

'కాంగ్రెస్‌తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు'

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల బి ఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలై వెనుకబడిపోయిందని పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో విఫలమైందన్నారు. ప్రజలు బీఆర్ఎస్ బీజేపీ మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, ఉపసర్పంచ్ గంధం సురేష్, ఎలిమినేట్ సాయి, మంగ్యా నాయక్, కోట్ల జగదీష్, కైసర్ ఖాన్, బొడిగె శంకర్ గౌడ్ సుధాకర్, జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో రోడ్ షో

నవతెలంగాణ-దేవరకొండ

నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని సోమవారం రాత్రి కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో రోడ్‌షో నిర్వహించారు. అంతకు ముందు స్థానిక మార్కెట్ యార్డ్ నుండి మున్సిఫ్ కోర్టు బస్టాండు ప్రధాన రహదారి మీనాక్షి చౌరస్తా వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సిపిఐ జాతీయ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి సీపీఐ(ఎం) జిల్లా నాయకులు నారి ఐలయ్య మాట్లాడుతూ కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టే బీజేపీని బొంద పెట్టాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి, నాయకులు గుత్త అమిత్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి వస్తే దేశాన్ని అమ్మేస్తారు: జూలకంటి



నవతెలంగాణ-వేములపల్లి

బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే దేశాన్ని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు హోల్‌సేల్‌గా అమ్మేస్తారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను చేసి ప్రజల సంపదను, వాళ్ల శ్రమను దోచి కార్పొరేట్ శక్తుల చేతిలో పెట్టే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా కార్మికుల, రైతుల, పేదవాళ్ల కు వ్యతిరేకంగా విధానాలను అనుసరించడం సిగ్గుచేటన్నారు. బీజేపీ గత ఎన్నికల ముందు రైతులను రెట్టింపు ధనవంతులను చేస్తామని రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నారు. అధికారంలోకి వచ్చాక అవినీతిని నిర్మూలిస్తానని చెప్పి అవినీతికి చట్టబద్ధత కల్పించారన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం దేశ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి, మాడుగులపల్లి సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ యాదవ్, రైతు సంఘం మండల అధ్యక్షుడు పాల్వాయి రామ్ రెడ్డి, ఎంపీటీసీ చైతన్య రెడ్డి, పాదూరి గోవర్ధని, సిపిఎం మండల నాయకులు చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, సైదులు, మండల కమిటీ సభ్యులు వడ్డగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఫలితాల్లో మునుగోడు నుండి అధిక మెజార్టీ రావాలి



నవతెలంగాణ-చండూరు

పార్లమెంట్ ఫలితాలలో మునుగోడు నియోజకవర్గం నుండి అధిక మెజార్టీ ఉండాలని కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం గట్టుప్పల్ మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బూత్ కమిటీల ఇన్‌చార్జి, బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలోని 119 నియోజవర్గాలలో కంటే మునుగోడు నియోజకవర్గానికి రాజకీయ చైతన్యం ఎక్కువ అని, మునుగోడు ఉప ఎన్నికతో రాష్ట్ర రాజకీయాలలో ఒక చరిత్రలో నిలిచిపోయే విధంగా జరిగిన పోరులో మునుగోడుకు పోరాటాల గడ్డ అని పేరు వచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో అన్ని నియోజకవర్గాల కంటే అత్యధిక మెజార్టీ మునుగోడు నియోజకవర్గం నుండి రావాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్తా, బూత్ కమిటీ సభ్యులు, బూత్‌ఇన్‌చార్జిలు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని సూచించారు.ఎన్నికల్లో కష్టపడిన ప్రతి కార్యకర్తకు కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది అని అన్నారు. స్థానిక ఎన్నికలలో కష్టపడిన వారికే అవకాశాలు ఉంటాయన్నారు.కాంగ్రెస్ బలోపేతం కోసం బీజేపీ,బీఆర్ఎస్ నుండి పార్టీలో చేరేందుకు గ్రామస్థాయిలలోనే బూత్ ఇన్‌చార్జిలు, బూత్ సభ్యులు నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, గట్టుప్పల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నామని జగన్నాథం, దండు యాదగిరిరెడ్డి, నామనిగోపాల్, సంపత్,చామల యాదయ్య, భీమగాని మల్లేష్, ఐలయ్య పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-నల్లగొండ టౌన్



పార్లమెంట్ ఎన్నికలలో రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నల్గొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యలు అన్నారు.మంగళవారం నల్గొండ మండలం పెద్ద సూరారం గ్రామంలో బీఆర్ఎస్‌కు చెందిన 200 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు.నూతనంగా పార్టీలో చేరిన వారిని గుమ్ముల మోహన్‌రెడ్డి, వంగూరి లక్ష్మయ్యలు హస్తం కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వచ్చిన మెజార్టీకి మించి ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రావాలన్నారు. ఈనెల 13న జరిగే ఎంపీ ఎన్నికల్లో చెయ్యి గుర్తుకు ఓటేసి రఘువీం రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెండెం రత్నమాలపాండు, గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి యాదగిరి, ఏడుదొడ్ల వెంకట్రామ్‌రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సింహ కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్



మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన దండ నర్సింహ వడదెబ్బకు గురై మంగళవారం మరణించారు.మృతదేహానికి కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాతనర్సింహగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎలిమినేడు గ్రామ శాఖఅధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, పీఏసీఎస్‌చైర్మెన్ ఏనుగు రఘుమారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ ,శ్రీశైలం, కాటం సత్తయ్య, అంశాల సత్యనారాయణ,సుర్కంటి శంకర్‌రెడ్డి,పబ్బు గిరిప్రసాద్,జనగాం సత్తయ్య, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

క్యామమల్లేశ్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-చండూరు



బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని,బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామమల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆపార్టీ మండల భూతరాజు వెంకన్న కోరారు.మంగళవారం మండల కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి 3,9 వార్డులలో మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్లా, నరేష్,తోట వినోద్‌చారి, కొనియాల మల్లికార్జున్, చెరుపల్లిమల్లేశ్, సంగెపు రాజు, రాపోలు వెంకటేశం, నాగాచారి, తదితరులు పాల్గొన్నారు.

బడుగు,బలహీన వర్గాలకు భరోసానిచ్చేది కాంగ్రెస్సే

నవతెలంగాణ-చండూర్



బడుగు,బలహీన వర్గాలకు భరోసానిచ్చేది కాంగ్రెస్‌పార్టీ మాత్రమేనని ఆ పార్టీ జిల్లా నాయకులు కలిమి కొండా జనార్ధన్, భూతరాజు వేణుఅన్నారు. మంగళవారం మున్సిపల్ పట్టణంలోని 9వ వార్డులో భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూతరాజు సూర్యం, పాలకూరి కిరణ్,కారింగు చిరంజీవి,సంగెపు శ్రీనివాస్,కర్నాటి యాదయ్య,రావిరాల వెంకన్న, చెన్నగాని శ్రీకాంత్, గురజా రమేష్, గజం ఉమేష్, పద్మ, పవన్‌కుమార్, మహమ్మద్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చండూరు

గట్టుప్పల మండలం లోని తేరట్‌పల్లి గ్రామంలో ఎంపీటీసీ గొరిగే సత్తయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపును కాంక్షిస్తూ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి వెంకటయ్య, పగిళ్ల కొండయ్య, మలిగే వెంకటేష్, పగిళ్ల సైదులు, బుట్ట సుప్రీం, గొరిగేశంకర్, రవితేజ, బండారి పూర్ణ, మలిగే మల్లేష్, బండ స్వామి, మలిగే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చామలను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత ఎస్సీకాలనీలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివిధ వార్డులలో ప్రచారం

పట్టణంలోని వివిధ వార్డులలో కాంగ్రెస్ బూత్ స్థాయి నాయకులు, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కౌన్సిలర్లు,బూత్‌స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ భ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని మండలాపురం, మంగళపల్లి గ్రామంలో ఎస్వీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ సందినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీ వెంకన్న, మాజీ సర్పంచ్ గుడుగుంట్ల లక్ష్మమ్మ శంభయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల సైదులు, నాయకులు బండమల్లారెడ్డి, పొడిశెట్టి వీరయ్య, పొడిశెట్టి మహేష్, తంగెళ్ల సత్తిరెడ్డి, మాచర్ల సుదర్శన్, వనం రామచంద్రరావు, కందికంటి యాదగిరి, కందికంటి వెంకన్న పాల్గొన్నారు.

రఘువీర్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వేములపల్లి



కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతరెడ్డి టీపీసీసీ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, మాజీ సర్పంచ్ రేగటి రవీందర్ రెడ్డి , రావు ఎల్లారెడ్డి ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కురుపయ్య ,పుట్టల శ్రీను ,సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదయ్య, పుట్టల పెద్ద వెంకన్న, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు పుట్టల కొమ్ము వెంకన్న, ఎస్కే హాజి, బొంగర్ల గిరి, బొంగర్ల వినోద్, పుట్టల గురువయ్య, ఏలే నాగేశ్వర్ రావు ,దైద గిరి, పుట్టల జాన్, పుట్టల శ్రీనివాస్, కోట సుందర్, పెదపంగా రాము, నవీద్ పాల్గొన్నారు.

భువనగిరి కోటపై ఎర్రజెండా ఎగరాలి

- బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం



నవతెలంగాణ-మునుగోడు

భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్నబీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని, పోరాటల అడ్డా భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగురావేయాలంటే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కొంపెల్లి గ్రామంలో జహంగీర్ గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఈ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. పూటకో పార్టీలు మార్చే నాయకులను ఓడించాలని, మునుగోడు నియోజకవర్గవెనుకబాటుకు కారణం గత పాలకులే కారణమని తెలిపారు. మూసీ నది ప్రక్షాళన చేయాలని పాదయాత్రలు, సాగు,త్రాగునీరు కోసం పోరాటాలు నిర్వహించడంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించారన్నారు.మునుగోడు నియోజకవర్గంలో ఇళ్ల స్థలాల కోసం, కార్మికుల కోసం, గీత కార్మికుల సమస్యల కోసం, పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడింది కమ్యూనిస్టు లేనని పేర్కొన్నారు.నాడు వ్యాపారులు, రాజకీయ నాయకులు వేరుగా ఉండేవారన్నారు.నేడు వ్యాపారులే రాజకీయనాయకులుగా మారారన్నారు.నేటి ఎన్నికల్లో వేల కోట్ల రూపాయలు ఉన్న అధిపతులు పోటీ చేస్తున్నారని, వారు ఇంకా ఎక్కువ సంపాదించడానికి ప్రయత్నాలు చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు వడ్లమూడి హనుమయ్య , గ్రామ కార్యదర్శి పగిళ్ల సైదులు , కొంక రాజయ్య, ఎట్టయ్య, జీడిమెట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

మతరాజ్యం వద్దు.. ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

నవతెలంగాణ-నాంపల్లి



మత రాజ్యం వద్దు, ప్రజా స్వామ్యాన్ని గెలిపించాలని సీపీఐ (ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. మంగళవారం నాంపల్లి మండలం నరసిహులగూడెం, పెద్దాపురం, చిట్టేంపాడ్, గ్రామాల్లో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లాంటి పార్టీలన్నీ ప్రైవేటీకరణ విధానాన్ని అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా కార్పోరేట్లకు అప్పనంగా కట్టబెడుతున్నాయని ఆరోపించారు. మతాన్ని అడ్డుపెట్టుకొని ఓట్లు రాబట్టాలని పన్నాగాలు చేస్తుందనీ అన్నారు. ప్రజా వ్యతిరేక బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్‌లను ఓడించాలని మన దేశ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కొమ్ము లక్ష్మయ్య, వెంకటయ్య, రాములు, సైదులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి

- మాజీ సీఎల్పీ నేత కుందురు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు



కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి జరుగుతుందని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఎంపీ అభ్యర్థి కుందూరు రఘు వీర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘు వీరుతో కలిసి కార్నర్ మీటింగ్ నిర్వహించారు. అంతకుముందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెంకట్ నగర్ నుండి మండల కేంద్రం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశంలో అనేక విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చి ప్రపంచ దేశాలకు భారతదేశాన్ని ఆదర్శవంతంగా నిలిపిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎడవెల్లి రంగ శాయి రెడ్డి రాష్ట్ర కార్యదర్శి యడవల్లి వల్లభ్ రెడ్డి జడ్పిటిసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి కొండేటి మల్లయ్య మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం డెలిగేట్ సభ్యులు ముంగి శివమరయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి నూకల వెంకటరెడ్డి మేరెడ్డి వెంకట్ రాహుల్ చేకూరి వంశీ వైస్ ఎంపీపీ బైరెడ్డి వేంకట రెడ్డి నర్సింగ్ విజయకుమార్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను కత్తి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు సన్మానం

నవతెలంగాణ-నాంపల్లి



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో మల్లాపురాజుపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి నవ్య 9.5, పల్లెటి అఫియా 9.5 పాయింట్స్ సాధించి పాఠశాల టాపర్స్‌గా నిలిచారు. ఇద్దరు విద్యార్థినులను మల్లాపురాజుపల్లి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షులు నాంపల్లి సతీష్ మాట్లాడుతూ లక్షలు పోసి సంపాదించుకునే జ్ఞానం కన్నా కష్టం నుంచి వచ్చే జ్ఞానం విజ్ఞానం గొప్పదని తమ గ్రామ విద్యార్థులు నిరూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలగోని అంజయ్య, చింతపల్లి శ్రీను, కలగోని జగన్,బోల్లం శ్రీకాంత్, పంగ లింగస్వామి, కనకటి శేఖర్,ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలుపించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలుపించాలని రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు. మిర్యాలగూడ మండలం ఊట్లపల్లి గ్రామంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉందని ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి లాంటి పథకాలు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఎంతో ఆసరాగా ఉండేదని, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని వాగ్దానం చేసి ఇవ్వలేకపోవడం తో నిరుపేదలు చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, మాజీ ఎంపీపీ ఒగ్గు జానయ్యా, నాయకులు కంపసాటి శ్రీనివాస్ ,గ్రామ శాఖ అధ్యక్షులు కొనకంచి చంద్రశేఖర రావు, ఎంపీటీసీ నకర కంటి కలమ్మవెంకన్న, మాతంగి రవి, సుంకరి రమణ, ఉపాధ్యక్షులు నాగేష్ చిమలపాటి శేఖర్, నకిరేకంటి గోపి కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువును పరిశీలించిన జిల్లా మైనింగ్ ఏడీ జాకబ్

- నవతెలంగాణ' కథనానికి స్పంధన

నవతెలంగాణ-పెద్దవూర



చెరువుల్లో మట్టి దందా.. అనుమతులు లేకున్నా తవ్వకాలు అంటూ నవతెలంగాణలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కలెక్టర్ హరిచందన ఆదేశాల మేరకు జిల్లా మైనింగ్ ఏడీ జాకబ్, ఏజీ బాలు మంగళవారం నాయినవాణికుంట చెరువులో తరలించిన మట్టి గుంటలు, అలాగే అనుమతి లేకుండా చెరువులో తీసిన బావులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా మైనింగ్ ఏడీ జాకబ్ మాట్లాడుతూ అనుమతి లేకుండా మట్టిని తరలించిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మట్టిని ఎక్కడికి అయితే తరలించారో పరిశీలించి అక్కడి మట్టిని పంచనామా నిర్వహిస్తామన్నారు.

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే బాలునాయక్



నవతెలంగాణ-దేవరకొండ

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని ఎల్లారెడ్డి బావి, ఏర్రగుంట పల్లి గ్రామలలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి ఓటు వేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ వడిత్య దేవేందర్ నాయక్, పల్ల నరసింహారెడ్డి, సిరందాసు కృష్ణయ్య లోకసాని శ్రీధర్ రెడ్డి, మారుపాకుల సురేష్ గౌడ్, జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్, కిన్నెర హరికృష్ణ, కార్యకర్తలు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నకొండేటి

నవతెలంగాణ-మాడుగులపల్లి

నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపుకై ఇంటింటి ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని కన్నెకల్, ధర్మపురం, గోపాలపురం మాచనపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి రఘువీరా రెడ్డిని అత్యధికమైన మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంపీటీసీ కొత్త దశరథ, చింత రెడ్డి సైదిరెడ్డి,ఎర్రబోలు వెంకట్ రెడ్డి,చింత రెడ్డి భాస్కర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కొండేటి శంకర్, పగిళ్ల వెంకటేశ్వర్లు,చెన్నయ్య,సతీష్, చలమంద, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ

నవతెలంగాణ-దేవరకొండ

మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ విభాగం ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఈ ఫైలింగ్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ రిటర్న్ శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఫిబ్రవరి 8వ తేదీ నుండి మే 7వ తేదీ వరకు 40 గంటల కోర్స్ లో 25 మంది విద్యార్థిని విద్యార్థులు శిక్షణ ఇచ్చారు. ముగింపు కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నిమ్మి కంటి గౌరీ శంకర్ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలను విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకొని భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మజ , డాక్టర్ ఎస్.శారదాదేవి,బాల తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, జెడ్పిటిసి, మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచులు మంగళవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సొంతగూటికి చేరారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీ తరపున సర్పంచులుగా ఎన్నికైన సల్కునూర్ రావులపెంట సర్పంచులు రాజు దొంతి రెడ్డి ,వెంకట్ రెడ్డి ,జెడ్పిటిసి ఇరుగు మంగమ్మ వెంకటయ్య ,మాజీ జెడ్పిటిసి ఇరగదిండ్ల పద్మ గోవిందు,రైతు సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఇరుగుదిండ్ల పద్మ గోవిందు, పిఏసిఎస్ డైరెక్టర్లు గొట్టే సైదులు, బంటు నాగమ్మ సైదులు, కోడిరెక్క శంభులింగం, చింతకాయల వీరేందర్, నిడుకొండ రామచంద్ర(చందు), వంగూరి వెంకటయ్య, ఇరుగుదిండ్ల రాజు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు అనంతరం మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు

నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని నల్లగొండ పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి గోలి సైదులు అన్నారు. నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం ప్రచారంలో భాగంగా మంగళవారం దేవరకొండ నియోజకవర్గంలో, పట్టణంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజలకు ఓటు విలువ తెలవకుండా రాజకీయ నాయకులు, ప్రభుత్వం అవగాహన కల్పించలేదన్నారు. ఓటర్లకు ప్రలోభాలకు గురిచేస్తూ మద్యం, డబ్బు ఇచ్చిన వారికి ఓటు వేయాలనే విధంగా వాళ్ళని అందకారం లోకి నెట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఓటు విలువను తెలిసే విధంగా ప్రభుత్వం వారు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలగమల్ల యాదగిరి, కూన యాదయ్య, మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బతో సుతారీ మృతి



నవతెలంగాణ-మునగాల

వడదెబ్బతో సుతారీ మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా మునగాలమండలకేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండలకేంద్రానికి చెందిన తొండల సత్యం(53) సోమవారం రోజువారి దినచర్యలో భాగంగా సుతారీ పనికి వెళ్లాడు.ఎండలో పనిచేయడంతో అస్వస్థతకు గురయ్యాడు.ఈక్రమంలో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు.రెక్కాడితే డొ క్కాడని తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మృతుని కుటుంబ సభ్యులు కోరారు.

రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



కాంగ్రెస్ నల్గొండ ఎంపీ అభ్యర్థి రఘు వీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి లారీ అసోసియేషన్ నాయకులను కోరారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో రఘువీర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ లారీ అసోసియేషన్ నాయకులు ముద్రించిన గోడపత్రికలను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. తమ అసోసియేషన్ పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలపడం పట్ల సంతోషకరం వ్యక్తం చేశారు. లారీ యజమానులకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు, రాష్ట్ర అసోసియేషన్ చైర్మెన్ రామినేని శ్రీనివాసరావు, జిల్లా గౌరవఅధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, తునంకృష్ణ, విలాసకవి నరసరాజు,యలమందల నర్సయ్య, నర్సింహారావు,గౌసియుద్దీన్ పాల్గొన్నారు.

కార్మిక హక్కులకు అండగా నిలిచిన జహంగీర్‌ను గెలిపిద్దాం

- **కార్మిక వ్యతిరేక మతోన్మాద బీజేపీని ఓడిద్దాం**
- **సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మధు**

నవతెలంగాణ-తుంగతుర్తి



కార్మిక పోరాటాలకు నిత్యం అండగా నిలిచిన సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎండీ జహంగీర్‌ను అత్యధిక మెజారిటీతో కార్మిక వర్గం గెలిపించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు పిలుపునిచ్చారు.మంగళవారం నాడు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో 'పార్లమెంట్ ఎన్నికలు కార్మికుల కర్తవ్యం'అనే అంశంపై సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కోట్లాది మంది అసంగిటిత రంగ కార్మికులు ఉన్నారన్నారు.వారికి కనీసవేతనాలు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం వహించిందన్నారు.పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2014 కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.భవన నిర్మాణరంగంలో పని చేస్తున్న సెంట్రింగ్, రాడ్ బైండింగ్, పెయింటర్ వర్కర్స్, కార్పెంటర్ వర్కర్స్, ఇతర కార్మికులకు సంక్షేమ బోర్డును సాధించుకున్న నిధులు లేమితో బోర్డు ఉత్సాహ విగ్రహంగా ఉందన్నారు.దేశంలో కోట్లాది పెండింగ్ దరఖాస్తులు ఉండడం వల్ల ప్రమాదానికి గురైన బాధిత కుటుంబాలకు అన్యాయం జరుగుతుందన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయకుండా తాత్సారం చేయడం వల్ల కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో సీఐటీయూ జహంగీర్‌కు సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మూడవ సారి అధికారంలోకి బీజేపీ వస్తే రాజ్యాంగం మార్చే కుట్ర జరుగుతుందన్నారు.దళితులకు, మైనార్టీలకు, గిరిజన,ఆదివాసులకు భవిష్యత్‌లో రిజర్వేషను లేకుండా చేస్తారని అవేదన వ్యక్తం చేశారు.సవంత్సరానికి రెండూ కోట్ల ఉద్యోగాలు ఉసికాకి అయిందన్నారు.పెద్దనోట్ల రద్దు, పేదల ఖాతాలో 15 లక్షలు రూపాయలు వేస్తానని ప్రజలతో వ్యక్తి గత ఖాతాలు తీయించి రూపాయి కూడా ఈ పదేళ్ల కాలంలో మోది సర్కార్ వెయ్యలేదన్నారు... అందుకని మోదీ మూడవ సారి అధికారంలోకి వస్తె దేశం లో అధ్యక్షతర పాలనతో మత రాజ్యాంగం ప్రకారం పాలన చేస్తారని, భిన్నత్వం లో ఏకత్వం కలిగిన భారత దేశంలో ఏక స్వామ్యం పరిపాలన చేస్తారని ఆయన తెలిపారు.. అలాంటి ఫాసిస్టు పాలనను అంతం చేయడానికి కార్మిక వర్గం మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిజేపి నీ అధికారంలోకి రాకుండా అడ్డుకొని కార్మికులు చైతన్యవంతంగా ఉందన్నారు..ఈ సదస్సులో భవన నిర్మాణ రంగం జిల్లా కార్యదర్శి యాల్క సోమన్న, చెరుకు యాక సోమన్న, యాకలక్ష్మి, అనంతుల మల్లయ్య,రాధాకృష్ణ, బుర్ర శ్రీనివాస్, వజ్జెసైదులు, శేఖర్, మాల్సూర్, వెంకన్న, సతీష్, పరుశరాం, శ్రీను, విజయ్, యాదగిరి, చంద్రకళ, శోభ, ఉమ, అనిత తదితరులు పాల్గొన్నారు.

అంధులు ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

- **అన్ని కేంద్రాల్లో మౌలికవసతుల కల్పన చేయాలి**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అంధులు కూడా ఓటుహక్కును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ మెదటి అంతస్తులోని (f11) కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటువినియోగంపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13 తేదిన జరిగే ఓటింగ్ సందర్భంగా అంధులకు జిల్లావ్యాప్తంగా ఓటును వినియోగించుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని తెలిపారు. అన్ని ప్రాంతాల్లో వీల్‌చైర్స్, ర్యాంప్స్ సౌకర్యాలు అలాగే అంధులకు బ్రెయిలీలిపిలో



ఓటును బ్యాలెట్ పేపర్‌తో ఉపయోగించుకునేలా ప్రతి పోలింగ్ కేంద్రంలో బ్రెయిలీ లిపిలో బ్యాలెట్ పేపర్ అలాగే ఈవీఎం మిషన్‌పై బ్రెయిలీ లిపి ఏర్పాటు చేశామన్నారు.జిల్లాలో అంధులు, వికలాంగులు అందరు తమ యొక్క ఓటుహక్కును నూరు శాతం వినియోగించుకోవాలని సూచించారు.జిల్లాలో అంధులు 2193 మంది ఉన్నారని, ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించేలా అన్ని కేంద్రాల్లో సదుపాయాలు కల్పించామన్నారు.జిల్లాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వికలాంగులు 96.51 శాతం, ఒక్క తుంగతుర్తి నియోజకవర్గంలో 98.21 శాతం ఓటుహక్కును వినియోగించుకున్నారని తెలిపారు. స్వీప్ కార్యాచరణలో భాగంగా అంధులు వికలాంగులు అందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు.వారికి ప్రభుత్వం ఉచిత రవాణా, వికలాంగులకు(అంధులకి) పోలింగ్ బూత్ వద్ద వీరికి సహాయపడేలా వాలంటీర్లను నియమించామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వి.వెంకటరమణ, బ్రెయిలిలిపి ట్రైనర్ శ్రీనివాస్, సీడీపీఓలు కిరణ్మయి, శ్రీవాణి,సాయిగీత, పారిజాత,రూప,హేమ, అంధుల సంక్షేమ ప్రెసిడెంట్స్ వెంకటయ్య, ఉపేంద్ర పాల్గొన్నారు.

నృసింహుని నిత్యకల్యాణం



నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి లక్ష్మీనరసింహుని నిత్యకల్యాణం మంగళవారంఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనర్సింహామూర్తి, ఆంజనేయచార్యులు,కల్యాణంలో దంపతులు వెంకటరామారావు స్వాతి పాల్గొన్నారు.

మోటార్ బైక్‌ర్యాలీని విజయవంతం చేయాలి

- **ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించొద్దు**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఓటు హక్కు వినియోగించుకోవడం ఒక సామాజిక బాధ్యత భావించాలని ఓటర్ల అవగాహన కోసం బుధవారం ఉదయం 8 గంటలకు సూర్యాపేట పట్టణంలోని మెడికల్ కాలేజీ వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు మోటార్ బైక్‌ర్యాలీ నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెంకట్రావు తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం వెబెక్స్ ద్వారా జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు.స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లలలో చైతన్యం తీసుకురావడానికి బైక్‌ర్యాలీని పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరు తమ ఓటు వినియోగించుకోవాలని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం మన బాధ్యతని తెలియజేసేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు..స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఈ ర్యాలీని ప్రముఖ ఆంగ్ల పత్రిక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వారి సౌజన్యంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

అంతరంగ భావాలకు అక్షర రూపం ఆత్రేయ

- **వస్త్ర వ్యాపారవేత్త గండూరి శంకర్**

నవతెలంగాణ-సూర్యాపేట

అంతరంగ భావాలకు అక్షర రూపం ఆత్రేయ అని ప్రముఖ వస్త్ర వ్యాపార వేత్త గండూరి శంకర్ అన్నారు.శ్రీ జ్ఞాన సరస్వతి సంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా బాలభవన్ కేంద్రంలో జరిగిన ఆత్రేయ 103వ జయంతి వేడుకలో ఆయన మాట్లాడారు. ఆత్రేయ సరళ పదాలతో, 1400 గీతాలు రచించి జీవిత వేదాంతాన్ని సమాజానికి అందించారని, వారిని సినీ వేమనగా ఆయన అభివర్ణించారు.బాల భవన్ సూపరింటెండెంట్ బి.రాధాకృష్ణారెడ్డి అధ్యక్షతన తొలుత సినీ కవి



ఆచార్య ఆత్రేయ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, గాయకులు సామాజికవేత్త గుండా రమేష్,గాయకులు, సరిత, సుజాత, అబ్రహం ఆత్రేయ సినీ సంగీత విభావరి నిర్వహించారు.సినీ కవి ఆత్రేయ గీతాలు శ్రోతలను ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, నాగవెల్లి దశరథ, కల్లూరి నాగయ్య, బాలభవన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి

నవతెలంగాణ-మునగాల

కేంద్రంలో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం మండలంలోని తిమ్మారెడ్డిగూడెంలో సీపీఐ(ఎం),కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.అనంతరం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిమ్మారెడ్డి,వీరరాఘవరెడ్డి, నాయకులు పోటు అశోక్ కుమార్,ఎల్లావుల సైదులు, రావులపెంట శ్రీను, వెంకన్న, సీపీఐ(ఎం) కార్యదర్శి నందిగామ సైదులు, మాజీ సర్పంచ్. రావులపెంట వెంకన్న, మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు ములకలపల్లి సైదులు,డీవైఎ ఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు చిన సైదులు,పొన్నం వెంకటరమణ, మాజీ సర్పంచ్ బూసిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మారెడ్డి వీరరాఘవరెడ్డి, బూసిపల్లి శ్యామ్, సారెడ్డి సైదిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి,యర్రం ఉపేందర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, గుజ్జులవీరారెడ్డి, వెంకయ్య, పాల్గొన్నారు.



తాష్కెంట్ యూనివర్సిటీలతో వికాస్ ఫార్మసీ కాలేజీ ఎంఓయూల ఒప్పందాలు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండల పరిధిలోని 11వ వార్డు మున్సిపాలిటీ రాయనిగూడెం గ్రామ సమీపంలో గల వికాస్ ఫార్మసీ కళాశాలలో ఉజ్బెకిస్తాన్ దేశంలోని తాష్కెంట్ విశ్వవిద్యాలయంతో , పొరుగునే ఉన్న తజికిస్తాన్ యూనివర్సిటీతో వికాస్ కాలేజీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ యాజమాన్యం ఎంఓయు అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది.ఈ మేరకు తాష్కెంట్ యూనివర్సిటీలో మంగళవారం ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సుకు రాష్ట్ర ఫార్మసీ కళాశాలల గౌరవ అధ్యక్షులు, వికాస్ ఫార్మసీ కళాశాల చైర్మెన్ డాక్టర్ కే రామదాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా తాష్కెంట్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ అబ్దుల్ ఓమరఫ్, తజికిస్తాన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్మాస్ షాయియాన్ లతో వేర్వేరుగా ఎంఓయూలపైన ఆయన సంతకాలు చేశారు.,ఈ అవగాహనా ఒప్పందాల ప్రకారం



వికాస్ ఫార్మసీ కాలేజీలో చదువుతున్న బీఫార్మసీ, ఫార్మాడి ఫైనలియర్ విద్యార్థులు మూడు నెలల పాటు తాష్కెంట్, ఉజ్బెకిస్తాన్ యూనివర్సిటీలలో విద్యనభ్యసిస్తారు.అదేవిధంగా ఆ రెండు విశ్వవిద్యాలయ విద్యార్థులు కూడా మూడు నెలల పాటు వికాస్ ఫార్మసీ కళాశాలలో, నార్కట్‌పల్లి కామినేని వైద్య కళాశాలలో తరగతులకు హాజరవుతారని డాక్టర్ కే రామదాస్ తెలిపారు. ఈ అంతర్జాతీయ విద్యా ఒప్పందాల సందర్భంగా వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కుటుంబసభ్యులు కంచర్ల రమాదేవి అన్నారు. మంగళవారం పట్టణంలోని 17 ,22వ వార్డులో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు కనీసం గ్రామీణ ప్రాంతంలో తాగునీటి సరఫరా కూడా సక్రమంగా చేయలేకపోతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, పార్టీ పట్టణ కార్యదర్శి బెల్లంకొండ అమర్, న్యాయవాది నగేష్ రాథోడ్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులే

- **రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖాళీ**
- **రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మ**

నవతెలంగాణ-కోదాడరూరల్

పదేండ్ల నుండి దేశంలో ఉగ్రవాదుల బెడద లేదంటే దానికి కారణం బీజేపీ ప్రభుత్వమే నని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ అన్నారు. పట్టణంలో బీజేపీ జన జాతర సభ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్‌శర్మ ,నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, చౌడ శ్రీనివాసరెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు, మల్లెబోయిన అంజి యాదవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ పదేండ్ల నుండి కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కానీ ఉగ్రవాదుల అరాచకాలుగాని జరగట్లేదంటే కేవలం నరేంద్రమోడీ నాయకత్వమేనన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, చీకోటి ప్రవీణ్, కనగాల నారాయణ ,శ్రీలత రెడ్డి, బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, యాదా రమేష్, అక్కిరాజు యశ్వంత్, సాతులూరి హనుమంతరావు, కోట కొమ్ముల భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.



బీసీలకు కుల గణన చేపట్టి రిజర్వేషన్లు అమలు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

దేశవ్యాప్తంగా బీసీలకు కుల గణనను చేపట్టి జనాభా ప్రాతిపదికన బీసీలు మరియు మహిళల రిజర్వేషన్లు అమలు చేయాలని మండల పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన విన్నపం పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరు లీలావతి అన్నారు మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బీసీల సదస్సులు ఆమె పాల్గొని మాట్లాడారు కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ పక్షాలు బీసీల పై ప్రేమ వలకబోస్తూ కులగణన చేపడతామని హామీలు ఇస్తూ ఎన్నికల అనంతరం మరిచిపోవడం పరిపాటైందన్నారు.బీసీల జాతి అధ్యక్షుడు భరత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలు తమ హక్కుల సాధన కోసం ఐకమత్యంగా ఉండి దేశవ్యాప్తంగా పాలకవర్గాలపై వర్గాలపై ఒత్తిడి తేవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడులు

- **మూడు ద్విచక్ర వాహనాలు, సారా, నల్లబెల్లం స్వాధీనం**

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ సర్కిల్ ఎక్సైజ్ సిబ్బంది పలు గ్రామాల్లో దాడులు నిర్వహించినట్లు సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు.ఈ దాడులలో మూడు ద్విచక్ర వాహనాలు, 21 లీటర్ల సారా, 50 కేజీల నల్ల బెల్లం స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశామన్నారు.కొత్త దొనబండతండాకు చెందిన బానోతుబాలు తన ద్విచక్ర వాహనపై ఎనిమిది లీటర్ల నాటుసారా తరలిస్తుండగా బైకును సీజ్ చేశామన్నారు.వెల్లటూరు కాలనీకి చెందిన దాసుల నరసమ్మ ఎనిమిది లీటర్ల సార తరలిస్తుండగా టీవీఎస్‌ను స్వాధీనం చేసినట్లు తెలిపారు.సాదుతండాకు చెందిన ధరావతలింగరంగమ్మ ఐదు లీటర్ల సారా, 50 కేజీల బెల్లం తరలిస్తుండగా వాహనాన్ని సీజ్ చేశామన్నారు.వివిధ కేసుల్లో 22 మందిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేశామని తెలిపారు ఈ దాడుల్లో ఎస్సైలు జగన్మోహన్‌రెడ్డి,దివ్య,వెన్నెల, గోవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

చామలను గెలిపించాలని గడపగడపకు ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీలో 314వ బూత్‌లో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేశ్, మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ, 15 వ వార్డ్ కౌన్సిలర్ ప్రియలత రాముగౌడ్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి లక్ష్మయ్యయ్య, రచ్చ శ్రీను, కందుకూరి గణేష్, గదారబోయిన సాంబయ్య, రచ్చ నరేష్, మల్లయ్య, నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కంబాల రాకేష్, శారాజ్, సతీష్ మహీందర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సీతారాంరెడ్డి మృతి

- **సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**

నవతెలంగాణ-నేరేడుచర్ల

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కుసుమ సీతారాంరెడ్డి(72) అనారోగ్యంతో సోమవారం రాత్రి మరణించారు.ఆయన పార్థీవ దేహంపై మంగళవారం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఎర్రజెండా కప్పి విప్లవ జోహార్లర్పించారు.ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాంరెడ్డి మొదటి నుండి సీపీఐ(ఎం)లో ఉంటూ ఫత్తేపురం గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారని గుర్తు చేశారు.ఈ



కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, మండలకమిటీ సభ్యులు మర్రి నాగేశ్వరరావు, కట్ట మధుబాబు, మామిడి నాగసైదులు, మచ్చసోమయ్య, ఫతేపురం గ్రామ శాఖకార్యదర్శి మడుపు దేవయ్య, అన్నపురెడ్డి రాంనర్సింహారెడ్డి, ఆరె వెంకటయ్య, అలుగుబెల్లి నర్సిరెడ్డి, మేకల సురేందర్ రెడ్డి, కొనుగంటిరామిరెడ్డి, కొప్పుల అశోకొరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఉపాధి కోసం పోరాడిన సీపీఐ(ఎం)ను గెలిపించండి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి**

నవతెలంగాణ-మద్దిరాల

పేద ప్రజల ఉపాధి కోసం పోరాటాలు నిర్వహించిన సీపీఐ(ఎం)ను గెలిపించాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని ఉపాధి కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దిరాల మండలంలో అనేకమంది పేదలకు కూడు,గూడు కోసం ఎర్రజెండా అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిందన్నారు.ఎర్రజెండా పోరాట ఫలితంగానే పేదలకు ఉపాధిహామీ చట్టం వచ్చిందన్నారు.పేదలకు ఉపాధికావాలన్నా ,పేదల సమస్యలు పరిష్కారం కావాలన్నా జహంగీర్‌ను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి,సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు,సీపీఐఎం జిల్లా కమిటి సభ్యులు వేల్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-చిలుకూరు

కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు కోరారు.మంగళవారం మండలంలోని రామాపురం, చిలుకూరు, సీతారాంపురం, ఆర్లగూడెం గ్రామాలలో రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) సిపిఎం సీనియర్ నాయకులు గండేపల్లి వెంకటేశ్వరరావు,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు ,మాజీ ఎంపీపీలు బొలిశెట్టి నాగేంద్రబాబు, బజ్జూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ మండల కార్యదర్శి హనుమంతరావు,మాజీ వైస్‌ఎంపీపీ వట్టికూటి నాగయ్య పాల్గొన్నారు.

పాలకవీడు: మండలంలోని బొత్తలపాలెం, ఎల్లాపురం, సింగారం, గుడుగుంట్లపాలెం గ్రామాల్లో కాంగ్రెస్, సీపీఐ(ఎం) నాయకులు ప్రజలను కలిసి ఓట్లను అభ్యర్థించారు. కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు సుబ్బారావు, స్థానిక ఎంపీపీ గోపాల్‌నాయక్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అనంత ప్రకాష్ లు మాట్లాడారు. దేశంలో బీజేపీ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, మతోన్మాద మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాయపడతాయని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో నియంతగా వ్యవహరించిన బీఆర్ఎస్‌ను,కేంద్రంలోని బీజేపీని ఓడించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బుజ్జి మోతిలాల్‌నాయక్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నర్సింహారావు, వైస్‌ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్, అందే రాజు, అత్తి రాంబాబు, వడ్డేసైదయ్య, బోగాల రామనర్సింహారెడ్డి,కనకయ్య, మాధవరావు, నరేష్, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

అల్లూరి సీతారామరాజు 100వ వర్థంతి సందర్భంగా ఆత్మకూర్ (ఎస్) మండలంలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య,పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, మండల నాయకులు పోతురాజు ప్రతాప్, కొరివి అంజయ్య, అల్లి వీరయ్య, వరికుప్పల మల్లయ్య, లింగ మల్లమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గఅభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగంసుధాకర్‌రెడ్డి కోరారు.మంగళవారం మండల కేంద్రంలో చామల గెలుపుకోసం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.నమూనా బ్యాలెట్‌ను ఓటర్లకు చూపిస్తూ అవగాహన కల్పించారు. దేశంలో ఇందిరమ్మ రాజ్యం రావాలన్నా,పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్‌కు



ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న ,నాయకులు కళ్లెం కృష్ణారెడ్డి,పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి, మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, మండల నాయకులు చురకంటి చంద్రారెడ్డి,బొడ్డుపల్లి అంజయ్య, బండారు లింగారెడ్డి,ఇమ్మారెడ్డి రాజ బహదూర్‌రెడ్డి,బండపల్లి యాదగిరి,సాగర్, బద్దం వెంకట్‌రెడ్డి, జూలూరి కేశవాచారి, ఏక స్వామి,మధు, అనంతులవెంకన్న, మొగుళ్ళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్

నవతెలంగాణ-చివ్వెంల

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తిరుమలగిరి గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని జెడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవింద్ రెడ్డి,భూక్యా నాగునాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పల శ్రీశైలం, పందిరి ప్రతాపరెడ్డి, పందిరి జైపాల్‌రెడ్డి, కంచల శ్రీనివాస్‌రెడ్డి, నాగయ్య వెంకన్న శ్రీను, సైదులు పాల్గొన్నారు.

క్యామమల్లేశ్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని జలాల్‌పురం, రాఘవాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామమల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, మాజీ గ్రంథాలయ చైర్మెన్ మోడెపు సురేందర్ విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెడ్డు భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీను, దయాకర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతనకల్: బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామమల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని ఎర్రపాడు, దిర్శనపల్లి, పెద్దనెమిల, కొత్తతండా గ్రామాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్, మండల ప్రధానకార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, మాజీ సర్పంచ్ల పోరం మండల అధ్యక్షుడు చుడి లింగారెడ్డి, మండల నాయకులు, గాజుల తిరుమల్ రావు, గాడుదల లింగరాజు, బిక్కి బుచ్చయ్య, బత్తులవిద్యాసాగర్, తాడూరుసైదులు, బత్తుల విజయ్ కుమార్, మల్లికార్జున్, పాండు మల్లయ్య వీరుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
బుధవారం | మే 08, 2024 | www.navatelangana.com

అకాల వర్షాలకు నేలరాలిన మామిడికాయలు

- రైతులను ఆదుకోవాలి: సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్



నవతెలంగాణ-అడ్డ గూడూరు

అకాల వర్షాలతో మండలంలో మామిడి కాయలు నేలరాలాయి. నష్ట పోయిన మామిడి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామన్నారు. సుమారు నాలుగు నుంచి ఐదు కింటల మామిడి కాయలు నేలమట్టం అయినాయి అని వాపోయారు. అధికారులు సర్వే చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా ధర్నాలు చేసి బాధితుల పక్షాన నిలబడి కొట్లాడుతాం అన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు వళ్లంభట్ల శ్రీనివాసరావు, ఆకుల మల్లేష్, సుగుణమ్మ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరు టౌన్



సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని కోరుతూ మంగళవారం ఆలేరు పట్టణంలోని క్రాంతి నగర్, సిల్క్ నగర్, మార్కండేయ కాలనీలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డప్పు కళాకారులు ఆడుతూ పాడుతూ జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మొరిగాడి చంద్రశేఖర్, మోరిగాడి రమేష్, గణగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, ప్రచార కార్యదర్శి ప్రభాకర్ ,ఎండి అమీర్, ఉపేందర్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

మతం కంటే మానవత్వం గొప్పది

- పరుల సేవే పరమావధి
- మానవత్వానికి మారుపేరు యాకూబీ
- అనాథల కోసం ఆశ్రమం



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రక్తం పంచుకు పుట్టిన వారే ఆస్తులు లాగేసుకుని కన్న తల్లి దండ్రులను వీధుల్లో వదిలేస్తున్న కాలం... జీవితం చరమాంకంలో తల్లి దండ్రులను చంటి పిల్లల్లా సాకాల్సిన వారు అనాథాశ్రమాలకు తరలిస్తున్న దుస్థితి. ఇలాంటి పరిస్థితులను చూసి చలించిన ఓ ముస్లిం దంపతులు అలాంటి వృద్ధులను అక్కున చేర్చుకుని ఆదరిస్తున్నారు. మీకు మేమున్నామంటూ భరోసా నిస్తూ అక్కున చేర్చుకుని సొంత బిడ్డల్లా సాకుతూ మానవత్వానికి మారు పేరుగా నిలుస్తున్నారు. వారే రాయగిరిలోని 'సహృదయ అనాథ వృద్ధాశ్రమం' నిర్వాహకులు మహ్మద్ యాకూబీ, చోటు దంపతులు.

యాకూబీ కుటుంబ నేపథ్యం..

ఉమ్మడి వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన ముస్లిం దంపతులు మహ్మద్ యాకూబీ-చోటులు బాల్యం నుంచే మానవ సేవపట్ల ఆసక్తి కలిగిఉన్నారు. వివాహానంతరం యాకూబీ, చోటు దంపతులు అనాథ వృద్ధులకు, నిరుపేదలకు సేవ చేయాలనే సంకల్పంతో 2007లో ఉమ్మడి వరంగల్ జిల్లా హన్మకొండ లోని ఎన్ఐటి పరిధి లోనీ ప్రశాంత్ నగర్ లో మొదట ఇద్దరు అనాథ వద్దులతో "సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమం" స్థాపించారు.

రాయగిరిలో సహదయ వద్దాశ్రమం ఏర్పాటు..

యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి, హైదరాబాద్‌తో పాటు నాలుగు బ్రాంచులలో గత 20 సంవత్సరాలుగా 5000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సేవచేస్తున్నారు. ఇప్పటి వరకు 300 మంది అనాథ వద్దులు చనిపోతే వారికి వారి మాతాచారం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. ప్రస్తుతం నాలుగు 'సహృదయ అనాథ వృద్ధాశ్రమం' బ్రాంచ్‌లలో సుమారు 450 మంది అనాథ వృద్ధులను, నిరుపేదలను చేరదీసి "మానవ సేవే మాధవ సేవ" గా భావించి వారికి కన్న కూతురూ, కొడుకు వలే అన్ని విధాలుగా సేవలు చేస్తున్నారు. యాకూబీ-చోటు దంపతులకు ఇద్దరు సంతానం. వీరిలో కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు అకీమ్ పర్వేజ్ చిన్నతనం నుండి తల్లిదండ్రులు చేసే సేవా మార్గాన్ని చూస్తూ పెరిగి తను కూడా సేవ చేయాలనే ధృకృథంతో తల్లిదండ్రుల సేవా బాటలో నడుస్తూ ఆశ్రమాలను చూసుకుంటూ ఉన్నాడు.

మతం కంటే మానవత్వం గొప్పది

యాకూబీ చోటు దంపతులు ముస్లిములు అయినప్పటికీ మతం కంటే మానవత్వం గొప్పదని, ఆశ్రమంలోనీ అనాథ వృద్ధులు చనిపోతే, వారి కుల, మతాలకు అతీతంగా వారి వారి మతాచారం ప్రకారం అంతిమ సంస్కారాలు నిర్వహిస్తారు. హిందువుల అనాథ శవాలకు సైతం వారి సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహిస్తారు. సమాజ సేవ చేయడంలో పురుషులే కాదు,స్త్రీలు కూడా చేయగలరు అని నిరూపిస్తుంది యాకూబీ.

సేవకు సత్కారం

1).పది సంవత్సరాల నుండి ఎందరో అనాథలను అక్కున చేర్చుకొని సేవలు చేస్తున్నందుకు గాను 2016 లో తెలంగాణ రాష్ట్ర అవతరణ



దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా"ఉత్తమ సేవ మహిళ పురస్కారం"అందుకున్నారు.

2) ముస్లిం మహిళ అయినప్పటికీ మతాలకు అతీతంగా వారి వారి మతాచారం ప్రకారం అంతిమక్రియలు నిర్వహిస్తున్నద్దుకు "వరల్డ్ పీస్ సొసైటీ " వారు "శాంతిదూత పురస్కారం"అందించారు.

3) మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా "ఉత్తమ సేవా పురస్కారం" అందుకున్నారు.

4) ప్రముఖ సినీ నటులు, మాజీ పార్లమెంటు సభ్యులు మాగంటి మురళీమోహన్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ తెలుగు విశ్వవిద్యాలయం వారు"మథర్ థెరిస్సా విశిష్ట పురస్కారం" అందించారు.

5) ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చేతుల మీదుగా "జాతీయ ఉత్తమ మహిళ పురస్కారం" అందుకున్నారు.

ఇవే కాక గత 20 సంవత్సరాలుగా చేస్తున్న సేవలకు గుర్తింపుగా రెండు తెలుగు రాష్ట్రాలలోని "ప్రముఖ స్వచంద సంస్థ" ల నుండి ఎన్నో సేవా పురస్కారాలు , అవార్డులు, అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకుని పలువురికి ఆదర్శంగా నిలిచారు.



కష్టజీవుల కల్పవృక్షం సీపీఐ(ఎం)ను గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు టి .స్కైలాబ్ బాబు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కష్టజీవుల కల్పవృక్షం సీపీఐ(ఎం)ను గెలిపించాలని, కడుపేదల సమస్యల పరిష్కారం కోసం కడవరకు పోరాడే ఎర్రజెండా ముద్దు బిడ్డ ఎండి.జహంగీర్‌కు ఓటు వేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు టి.స్కైలాబ్ బాబు కోరారు. మంగళవారం మండలంలోని కొత్తగూడెం, వాయిల్లపల్లి, నారాయణపురం గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలతో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో కూలీలు వలసలు పోవద్దని యూపీఏ ప్రభుత్వంతో కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించి మంత్రి పదవిని కాలదన్ని జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం తెచ్చింది సీపీఐ(ఎం) అన్నారు. ఉపాధి హామీ చట్టం అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం కమ్యూనిస్టుల త్యాగాల ఫలితంగా వచ్చాయన్నారు. 2000 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ బషీర్ బాగ్ లో ముగ్గురు సీపీఐ(ఎం) కార్యకర్తల ప్రాణ బలిదానం, సుదీర్ఘ ఉద్యమ ఫలితమే నేటి ఉచిత కరెంట్ అన్నారు. పూటకొక పార్టీలు మార్చే అభ్యర్థులు ప్రజాసమస్యలు పట్టించుకోరని విమర్శించారు. ఈ కార్యక్రమములో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాసాచారి, నాయకులు సురుకంటి శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఆర్ వెంకటేష్, ప్రవీణ్, నరసింహ కొమ్ము మల్లేష్, దోనూరు లక్ష్మారెడ్డి, దోనూరు భాస్కర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు చింతకాయల నరసింహ, అంజయ్య, లాలయ్య, సిలివేరు గాలయ్య, బొంగు ముఖేష్, జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

చామల గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు నాలుగో వార్డ్‌లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ పట్టణ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుత్త సమంతా రెడ్డి, ఆలేరు టౌన్ మత్స్యశాఖ అధ్యక్షుడు బరిగే శ్రీనివాస్, బొద్దుల మంగ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.184 ,89 బూతులలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు చామల కిరణ్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎగ్గిడి శ్రీశైలం, శ్రీనివాస్ , పాము అనిత పాల్గొన్నారు. బహదురుపేట ఆరవ వార్డులో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ గెలుపు కోరుతూ మాజీ సర్పంచ్ కుళ్ల నరసింహులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూళ్ళ సిద్ధులు, సంఘీ మైసయ్య, ఆంజనేయులు ఉన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ

పట్టణంలో 182 పోలింగ్ బూత్ పరిధిలో కాంగ్రెస్ మేనిఫెస్టో సంబంధించిన కరపత్రాలు కాంగ్రెస్ పార్టీ సభ్యులు పంపిణీ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎజాజ్ ,తాళ్లపల్లి మహేష్, గడ్డం విజయలక్ష్మి, కాసుల భాస్కర్, చాగంటి లావణ్య-కృష్ణ, ముక్క వికాస్,చింతల చింటూ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం..

చామల గెలుపు కోరుతూ మండలంలోని కొల్లూరు, శ్రీనివాస్ పురంతో పాటు పలు గ్రామాలలో సీపీఐ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలను, రైతులను కలిశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిపాల్ రెడ్డి, శంకరయ్య, తెడ్డు ఆంజనేయులు, యాదబాక కిష్టయ్య పరశురామ్, మహేష్, ప్రవీణు, రవి, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఓటు వేయడం ప్రాథమిక బాధ్యత

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి



ఓటు వేయడం ప్రజల ప్రాథమిక బాధ్యత అని, మే 13 న పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటరు చైతన్యం కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టరు ఆవిష్కరించి మాట్లాడారు. పోలింగ్ రోజున అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. సలహాలు, సూచనల కోసం ఓటరు సహాయక కేంద్రం టోల్ ఫ్రీనెంబరు 1950 వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీప్ ప్రచార కార్యక్రమాల నోడల్ అధికారి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ. కృష్ణన్, వివిధ విభాగాల నోడల్ అధికారులు, యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శివలింగం, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌వి మోసపూరిత వాగ్దానాలు'

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో అధి కారంలోకి వచ్చిం దని, మాజీ మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో మంగళవారం బోనగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోరుతూ పార్టీ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ మాజీ డైరెక్టర్ పాశికంటి శీను, వార్డు అధ్యక్షులు నారాయణ సిద్ధులు, చింతకింది సిద్దులు, జలంధర్, ఉమాకాంత్, ప్రశాంత్ పాల్గొన్నారు. ఆలేరు పట్టణ మున్సిపల్ పరిధిలో మూడో వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపుకై ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు కొలుపుల హరినాథ్, వార్డు కౌన్సిలర్ బేతి రాములు, వార్డు అధ్యక్షులు కొంతం శంకర్, డాక్టర్ మురహరి, కోఆప్షన్ సభ్యులు బింగి లతా రవి, ఎర్ర ప్రశాంత్ టింకు పాల్గొన్నారు. 9వ వార్డులో 185 బూత్‌లో కౌన్సిలర్ మోర్తల సునీత రమణ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ వార్డు మెంబర్ మొర్తల భాస్కర్ రెడ్డి, మొర్తల సంతోష్ రెడ్డి, కిష్టిపాటి నరసింహ రెడ్డి, మొహమ్మద్ జమల్, గంగరాజు రామకృష్ణ సీనియర్ టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించండి



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఉపాధి హామీ చట్ట రక్షణకు పోరాడే సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ని పార్లమెంటుకు పంపండని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపును కోరుతూ ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అనంతరం గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలలో మాట్లాడుతూ సీపీఐ(ఎం) వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి ఆమె చట్టం వచ్చిందని అన్నారు.నేడు బిజెపి 10 సంవత్సరాల పాలనలో ఉపాధి హామీ పథకంకు ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలు బిజెపి ప్రభుత్వం చేస్తున్నది వారు విమర్శించారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ సుత్తి కొడవల నక్షత్రం గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని నర్సింహ ప్రజలను కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, పల్లెర్ల అంజయ్య,మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి,గ్రామ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్,శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, నాయకులు ఎండి. జహంగీర్, బొల్లెపల్లి కిషన్,పాండు, నర్సింహ,బొల్లెపల్లి పరమేష్, కళ్లెం లక్ష్మీ నరసయ్య, మైలారం శివ,తోటకూరి మల్లేష్ ,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ పాల్గొన్నారు.

మోడీతో ఉపాధి హామీ రద్దు అవుతుంది

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మోడీ అధికారంలోకొస్తే ఉపాధి హామీ చట్టం రద్దు చేపడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య ఆరోపించారు. మండలంలోని గోకారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం పరిశీలించి ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం నిధులు కుదిస్తూ చట్టాన్ని నీరు కార్చే పద్ధతిలో వ్యవరిస్తూ ఉపాధి హామీ చట్టం లేకుండా చేయడం కోసం అనేక మార్పులు చేర్పులు ఉపాధి హామీలో తీసుకురావడం జరిగిందని, కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడం మూలంగా ఉపాధి కార్మికులు పనిచేసిన వాటికి పెద్ద ఎత్తున బకాయిలు పేరుకు పోయాయని గత సంవత్సరం తో పాటు ఈ సంవత్సరం పనిచేసిన కార్మికులకు ఆరేడు వారాల బిల్లులు రాకపోవడం మూలంగా కూలీలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ఈ చట్టం నిలబడాలంటే తిరిగి పార్లమెంట్లో వామపక్ష ఎంపీల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని అందుకోసమే వ్యవసాయ కార్మికులంతా భువనగిరి పార్లమెంట్



సిపిఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ కు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుండి 300 రూపాయలు కూలీనిచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది కానీ ఎర్రటెండాలో పనిచేస్తున్న కూలీలకు 100,150 కి మించి రావటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, గౌడ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్,నాయకులు నారి రామస్వామి, నారి జంగయ్య, కొమ్ము ముత్తయ్య, శనిగారపు నరిసింహ పాల్గొన్నారు.

చేనేతలను విస్మరించిన బీజేపీని ఓడించాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముషం నరహరి

నవతెలంగాణ-గుండాల



చేనేత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన బీజేపీని ఓడించి, నిరంతరం ప్రజల, కార్మికుల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ముషం నరహరి చేనేత కార్మికులకు పిలుపు నిచ్చారు. మంగళవారం ఆయన గుండాల చేనేత సంఘంలో చేనేత కార్మికులను కలిసి భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ పదేండ్ల మోడీ పాలన చేనేత పరిశ్రమను పూర్తిగా నిర్వీర్యం చేసిందని,గత యూపీఏ ప్రభుత్వంలో అమలైన హౌజ్ కం వర్క్ షెడ్, హెల్త్ ఇన్సరెన్స్, ఐసీఐసీ లాంటి, అనేక సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాక,హైండ్లూమ్,పవర్ లూమ్,సంక్షేమ బోర్డులను కూడ ఎత్తి వేసిందని గుర్తు చేశారు.ఎన్నడూ లేనివిధంగా చేనేత బట్టలు, ముడి సరుకులపై, జీఎస్టీ పేరుతో పన్నులు వేసి చేనేత పరిశ్రమను పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి బడుగు శంకరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, రాజారం, రేగోటి శ్రీను, ఏలూరి మచ్చగిరి, కస్తూరి సంజీవ, లక్ష్మి, విజయ, రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమనేతను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు బోలగాని జయరాములు

నవతెలంగాణ-మోటకొండూర్



ప్రజాఉద్యమ నేత ఎండి జహంగీర్‌ని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లాకమిటి సభ్యులు బోలగాని జయరాములు ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని వర్టూర్ గ్రామంలో భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని కోరుతూ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు. 30 ఏండ్లుగా ఎర్రజెండా నీడన బడుగు బలహీన వర్గాల బ్రతుకులు మార్చాలని కష్టజీవులకు కష్టానికి తగ్గ ఫలితం రావాలని కోరుకుంటూ అనేక ఉద్యమాల ద్వారా ప్రజలకు న్యాయం జరిగేలా చూసిన వ్యక్తి కామ్రేడ్ ఎండి జహంగీర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి రాంనర్సయ్య, మండల నాయకులు వంగపల్లి సాయిలు, పార్టీ సభ్యులు లక్ష్మీ చంద్రకళ, జయమ్మ మరియు ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హమాలీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం



నవతెలంగాణ-రామన్నపేట

భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటు చేసిన మాదిరిగా హమాలీ కార్మికుల కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి బీమా సౌకర్యం కల్పించాలని సిఐటియు యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని కోరారు. రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలోని ఐకెపి సెంటర్లో పనిచేస్తున్న సందర్భంగా ఇటీవల ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలైన హమాలి కార్మికుడు తరాల నరసింహను పరామర్శించారు అనంతరం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, వారి కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రామన్నపేట మండల కన్వీనర్ గొరిగ సోములు, హమాలి కార్మిక సంఘం మండల కార్యదర్శి బూడిద బిక్షం, వేముల సైదులు, కన్నెబోయిన యాదయ్య, హమాలి సంఘం గ్రామ నాయకులు తేడ్ల బోర్రయ్య, ముత్తయ్య, రమేష్, నరసింహ, వెంకన్న, నాగేష్, జమదగ్ని, నరసింహ, నరేందర్, మధు, స్వామీ, రాములు, యాదయ్య, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-మోటకొండూర్



ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో మోటకొండూరు మండలంలోని నాంచారిపేట గ్రామం బీఆర్ఎస్ సర్పంచ్ పైళ్ల వినోద సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బచ్చే శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పైళ్ళ జంగారెడ్డి మరియు 100 మంది ఈరోజు మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లియెల్లంల సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పచ్చిమట్ల మదర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ శర్మ పంతులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శిమల్లేష్ గంగాపురం, కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ కుమార్, కాంగ్రెస్ మండల మాజీ ఉపసర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు ఎలిమినేటి జంగా రెడ్డి, కాంగ్రెస్ మండల కార్యదర్శి పైళ్ల సుదర్శన్ రెడ్డి, పైళ్ల లింగ రెడ్డి, కల్లూరి సత్యనారాయణ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఎంపల్ల ఎల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పైళ్ల ప్రసన్న కుమార్ రెడ్డి, వెంకన్న, గిరి, జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఏకు సంతోష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, మహేష్ రెడ్డి,నర్సింగ్, అజ్గర్, సాయి, శ్రీధర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

9న ఎన్నికల సభలో పాల్గొనున్న అమిత్ షా

నవతెలంగాణ-భువనగిరి



ఈ నెల 9న గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ పరిధిలోని రాయగిరిలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగ సభకు పాల్గొనడానికి రానున్నారు. ఈ సందర్భంగా మంగళవారం సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, ప్రధాన కార్యదర్శి మహేందర్ గుప్తా, పడాల శ్రీనివాస్, గూడూరు నారాయణరెడ్డి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థికి నెల జీతం విరాళం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండల పరిధిలోని నేలపట్ల గ్రామానికి సోమవారం రాత్రి భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ వచ్చిన సందర్భంగా గ్రామ మహిళలు తిలకం దిద్ది హారతితో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం గ్రామసభ నిర్వహించారు.నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ నేత నెల జీతం రూ.6500 మాజీ సర్పంచ్ తడక రామాంజనేయులు పదివేల రూపాయలు ఎన్నికల ఖర్చులకు జహంగీర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు జహంగీర్ విజయాన్ని కాంక్షిస్తూ ఉపన్యాసించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆశయ జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మాజీ ఎంపీటీసీ బత్తుల శంకర్ గౌడ్ శాఖ



కార్యదర్శి దెబ్బటి బక్కయ్య సహాయ కార్యదర్శి యనమల సంజీవ పార్టీ నాయకులు బుట్టి కృష్ణ గుర్రం ప్రమోద్ తడక శేఖర్ పుల్లయ్య గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- భువనగిరి రూరల్



మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన గ్రామంలోని ఉపాధి హామీ కార్మికుల దగ్గరకు వెళ్లి రానున్న లోక్ సభ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చేయి గుర్తుకి ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆదినారాయణ, మండల ఉపాధ్యక్షులు చుక్క స్వామి, మోహన్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కరుణాకర్, సీనియర్ నాయకులు బొక్క శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వాసగోని.సాయి గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షుడు జమాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్ గౌడ్, బాలకృష్ణ యాదవ్, సురేష్ రెడ్డి, అనిల్ గౌడ్, వంశీ, ఉదయ్, శివమణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లను ప్రభావితం చేసి ఉచితాల పంపిణీ పై ప్రత్యేక నిఘా

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రభావితం చేసేందుకు నగదు,మద్యం, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు,తదితర ఉచితాల పంపిణీ ద్వారా ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తప్పవని ఎస్పీ చందనా దీప్తి మంగళవారం తెలిపారు. జిల్లా ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం జిల్లా అంతటా విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ ఓటర్లను ఆకర్షించే వస్తువులు అక్రమ రవాణా కాకుండా దాదాపు ఇప్పటీ వరకు 4 కోట్ల 73 లక్షల ఎలక్ట్రానిక్ వస్తువులు,స్టీల్ సామగ్రి,ఇతర వస్తువుల పట్టుబడి చేయడం జరిగిందని అన్నారు.ఎవరైన ఓటర్లను ప్రభావితం చేసే, నగదు, మద్యం,ఇతర వస్తువులతో ప్రలోభాలకు గురి చేస్తే సీ.విజిల్ అప్ ద్వారా గాని సంబంధిత అధికారులకు పిర్యాదు చేయలాని అన్నారు.ఎవరైన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి ఓటర్లకు ప్రలోభాలకు గురి చేసి ఉచితలు పంపిణీ చేస్తే సెక్షన్స్ 188,171B/171E r/wIPC, మరియు ప్రజా ప్రాతినిధ్యచట్టం 1951 సెక్షన్ 123 , ఇతర సంబంధిత సెక్షన్లు కింద చర్యలు తీసుకుంటామన్నారు.

మతోన్మాద,అవకాశవాద శక్తులను ఓడించండి

నవతెలంగాణ-బీబీనగర్

ఈనెల 13న జరుగునున్న పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద, అవకాశావాద శక్తులను ఓడించండి అని సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ ప్రజలను కోరారు. నిత్యం ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థి ఎండి జాహింగిర్‌ను అత్యధిక ఓట్ల మేజారిటి కల్పించాలని కోరుతూ మంగళవారం నాడు మండలంలోని నేమురగొముల, రాయరావుపేట్ ,జియాపల్లి, జమిలాపెట్ ,గ్రామాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బండారు శ్రీరాములు, టంటం వెంకటేష్, రేసు రామచంద్ర రెడ్డి,ఎర్ర నోళ్ళ లక్ష్మయ్య, బండారి రాములు, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- భువనగిరిలో సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, పోతినేని సుదర్శన్

నవతెలంగాణ-చౌటుప్పల్



దేశంలోని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని, దేవుని పేరు, మతం పేరు చెప్పి ప్రజలను ఓట్లు అడుగుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య తెలిపారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని మోడి ప్రభుత్వం తన పనితనాన్ని చూపించి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగే స్థితిలో లేదన్నారు. బీజేపీ వైఫల్యాలను ప్రజల దృష్టిని దేవుని వైపు మళ్లించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. పేద ప్రజలు, సాధారణ శ్రామికులను మతం పేరుతో విభజించి చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. సరళీకృత ఆర్థిక విధానం ప్రతీది వ్యాపారమయమైందన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలు అమలు జరపడంలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఏమీ తేడా లేదన్నారు. స్వతంత్రంగా నడవాల్సిన ఈడీ, ఐటీ లాంటి దర్యాప్తు సంస్థలను బీజేపీ ప్రభుత్వం తమ చేతుల్లో రాజకీయ సాధనాలుగా వాడుకుంటుందని విమర్శించారు. తమ మాట వినని వారి మీద ప్రయోగించి, దారికి తెచ్చుకోవడానికి, బ్లాక్ మెయిల్ చేయడానికి ఆయుధాలుగా ఉపయోగిస్తుందని తెలిపారు. బీజేపీని వ్యతిరేకిస్తున్న వారిని జైళ్లలో పెడుతున్నారన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కొనసాగే అర్హత లేదన్నారు. తెలంగాణలో బీజేపీకి ఒక్క సీటు కూడా రాకుండా చేయాల్సిన అవసరముందన్నారు. గతంలో వచ్చినన్ని ఓట్లు కూడా రాకుండా చూడాలన్నారు. నిజామాబాద్‌కు పసుపుబోర్డు ఇస్తామని, అదిలాబాద్‌కు సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇస్తామని చెప్పి మోడి ప్రభుత్వం మొండి చేయి చూపిందన్నారు. గంగానది పరిశుభ్రం చేయడం కోసం వేల కోట్లు కేటాయిస్తామని బీజేపీ చెబుతుందని, తెలంగాణలో ఉన్న మూసీ ప్రక్షాళన వారికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ, మూసీ భారతదేశంలో భాగం కాదా అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండా, కమ్యూనిస్టులేనన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ మంది కమ్యూనిస్టులను గెలిపించాల్సిన అవసరముందన్నారు. భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్‌కు ఉన్న విలువలు మిగతా అభ్యర్థులకు లేవన్నారు. ఇతర పార్టీల అభ్యర్థులు డబ్బు, మతం, కులం చూపించి వస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే మచ్చలేని నాయకుడు జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్‌కు పంపించాలని ప్రజలను కోరారు.

బీజేపీ, కాంగ్రెస్‌లను ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలి: పోతినేని సుదర్శన్

భువనగిరి పార్లమెంట్‌లో బీజేపీ, కాంగ్రెస్‌లను ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న రైతాంగం, వ్యవసాయరంగానికి తీవ్రమైన ద్రోహం చేసి దాడి చేసిందన్నారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పోరాడి 760 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్, రాష్ట్రకమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, నున్న నాగేశ్వర్‌రావు, డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆనగంటి వెంకటేశ్, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, బండారు నర్సింహా, గంగదేవి సైదులు, నందిపాటి మనోహర్ పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారసత్వం కలిగిన జహంగీర్‌ను గెలిపించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-మద్దిరాల

భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన మహత్తరమైన వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం కలిగిన సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, మతోన్మాద బీజేపీ పాలన నుండి దేశాన్ని విముక్తి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ(ఎం) మద్దిరాల, తుంగతుర్తి, నూతన్‌కల్ మండలాల మండల కమిటీ సభ్యులు,శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సాయుధ పోరాటానికి కేంద్ర బిందువైన తుంగతుర్తిలో బీజేపీ మతోన్మాదశక్తులకు స్థానం లేకుండా చేయలన్నారు.



తుంగతుర్తి నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రోడ్లు,విద్యుత్, తాగు,సాగునీరు లాంటి సౌకర్యాలు కల్పించారన్నారు.ఇళ్లస్థలాలు, భూమి పంపిణీ చేశారని తెలిపారు.అలాంటి పోరాట యోధులైన భీమిరెడ్డి నర్సింహారెడ్డి,మల్లు స్వరాజ్యం వారసత్వం కలిగిన ప్రాంతం నుండి జహంగీర్‌కు అత్యధిక ఓట్లు పడేవిధంగా పార్టీ శ్రేణులు పనిచేయాలనిపిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు,కోటగోపి,డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్,గిరిజన సంఘ రాష్ట్ర నాయకులు ధర్మానాయక్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు,కల్లుగీతకార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటెస్వర్లు,సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం,వేల్పుల వెంకన్న, గోవింద్,దండ వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు,మడ్డి అంజిబాబు,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్,మండల నాయకులు నాయకులు బద్దం మల్లారెడ్డి,సత్యం,నారాయణ పాల్గొన్నారు. .

లారీ యజమానులు సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

లారీ యజమానుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర లారీ అసోసియేషన్ ఛైర్మన్ రామినేని శ్రీనివాసరావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరామని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్ర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశానని. ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సింగిల్ పర్మిట్ విధానం రద్దు చేయడంతో పాటు భారీగా పెంచిన ఫిట్నెస్ చార్జీలు తగ్గింపు ఇంకా అనేక రకాల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లానన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రవాణా రంగంలో ఉన్న లక్షలాది కార్మికులు ప్రస్తుతం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు తీర్మానం చేశామని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల అనంతరం లారీ యజమానులకు కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు అమలు చేసేందుకు సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ అడ్వయిజర్ ఆవుల రామారావు, సెక్రెటరీ దుర్గాప్రసాద్, ట్రెజరర్ గణేష్‌యాదవ్, వైస్ ప్రెసిడెంట్లు జగన్నాథరెడ్డి, సలీం, సాదిక్‌భాయ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటిఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

వేసవిలో నీటిఎద్దడి నివారణకు తక్షణచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు, ఇంజనీరింగ్ అధికారుల స్పెషలాఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సీహెచ్‌మిషన్ భగీరథ ఎస్సీ వెంకటేశ్వర్లు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా త్రాగు నీటి సమస్య తలెత్తె అవకాశం ఉందని, రాగల 15 రోజులు అధికారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.స్పెషల్ అధికారులు మున్సిపాలిటీ పరిధిలో వారికి కేటాయించిన వార్డుల ప్రకారం ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల అభిప్రాయాలను స్వీకరించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. మట్టపల్లి, కృష్ణాపురం డబ్ల్యూటీపీల ద్వారా 90 ఆవాసాల గ్రామాలకు తాగునీటి సరఫరాకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.నియోజకవర్గాల వారీగా తాగునీటి సరఫరా గురించి తెలుసుకున్నారు.ఎండ తీవ్రత వల్ల నీటి ఎద్దడి ఏర్పడినట్లయితే గ్రామాలలో ప్రత్యామ్నాయచర్యల ద్వారా తాగునీటిని అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అన్ని నియోజకవర్గాలలో త్రాగునీటి నిల్వల కొరకు శాశ్వత ఏర్పాట్లపై నివేదికలు సమర్పించాలని తెలిపారు.గ్రామాలకు ప్రతిరోజు నీటి సరఫరా జరిగేలా ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. మున్సిపాలిటీలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక అధికారులు చిన్న చిన్న సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.రానున్న 15 రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు తాగునీరు అందే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ వీవీ.అప్పారావు, సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, మిషన్ భగీరథ అధికారులు శ్రీనివాసరావు, అరుణాకర్‌రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, కోదాడ రమాదేవి, తిరుమలగిరి రామదుర్గారెడ్డి, హుజూర్‌నగర్ శ్రీనివాస్‌రెడ్డి, నేరేడుచర్ల అశోక్‌రెడ్డి, ఆర్డీవో సురేష్‌కుమార్,మున్సిపల్ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ...

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించండి

- రంగులు మార్చే రాజకీయ నాయకుల్ని తిరస్కరించండి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని, పూటకో పార్టీ మార్చి ఊసరవెల్లి రాజకీయాలను చేసే మతోన్మాద బీజేపీని, అవినీతికర కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలోని వినాయక ఫంక్షన్‌హాల్‌లో సీపీఐ(ఎం) నకిరేకల్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాలప్రమీల అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతరాజ్యం వద్దు ప్రజా స్వామ్యమే హద్దుగా పని చేయాలన్నారు. ప్రజా స్వామ్యం పరిరక్షణ కోసం పని చేసే అభ్యర్థి నిరంతరం ప్రజల తరపున నిలబడుతూ హక్కుల కోసం పోరాడే జహంగీర్‌ను గెలిపించాలని కోరారు.మహత్తర తెలంగాణ రైతాంగ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న సీపీఐ(ఎం) పార్టీని గెలిపించాలని కోరారు.దేశ రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించుకుందన్నారు.పేదలు కష్టజీవుల తరఫున నీతి,నిజాయితీతో పోరాడుతున్నది ఎర్రజెండా ఒక్కటేనన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడానికి సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు.బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లాంటి పార్టీలన్ని ప్రయివేటీకరణ విధానాన్ని అమలు చేస్తూ ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా బడా కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెడుతున్నాయన్నారు. ఒక వైపు అంబానీ, ఆదానిలకు ప్రభుత్వ సంస్థలు కట్టబడుతూనే మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ బీజేపీ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. మతాన్ని అడ్డుపెట్టుకొని ఓట్లు కోసం చేస్తున్న పన్నాగాలను తిప్పుకొట్టాలని కోరారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, నిత్యావసరాల ధరలను విచ్చలవిడిగా పెంచి పేదల నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక బీజేపీ,కాంగ్రెస్,బీఆర్ఎస్‌లను ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీసభ్యులు తుమ్మల వీరారెడ్డి, అరుణ జ్యోతి, భువనగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్ లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్,బొజ్జ చినవెంకులు,జిట్ట నగేష్, దండంపెల్లి సత్తయ్య, అవిశెట్టి శంకరయ్య, మల్లంమహేష్, రాచకొండ వెంకన్న, ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, జిట్ట సరోజ, వంటెపాక వెంకటేశ్వర్లు, మర్రి వెంకటయ్య, నాగమణి, వంటెపాక కృష్ణ పాల్గొన్నారు.



పోలింగ్‌కేంద్రాల్లో అన్ని వస్తువులు కల్పించాలి

- ఎన్నికల సాధారణ పరిశీలకులు రాబర్ట్ సింగ్ క్షత్రిమయుం

నవతెలంగాణ-తుంగతుర్తి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్రీ రాబర్ట్ సింగ్ క్షత్రిమయుం, ఐఏఎస్ లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను (231, 232,233, 235,236) పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.వికలాంగుల కోసం ర్యాంపు ఏర్పాటు చేయాలని అదేవిధంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెలుతురు కోసం లైటింగ్. ఫ్యాన్లు, ఫర్నీచర్, తాగునీరు, మరుగుదొడ్లు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలన్నారు.పోలింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారులు తనిఖీలు చేసి అన్ని వసతులు ఉన్నాయా లేదా అని పరిశీలించాలన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాటు చేయాలని ఆదేశించారు అనంతరం మండల కేంద్రంలోని ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి బీఎస్.లత, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు. డీఎస్పీ రవి. అదనపు సహాయక రిటర్నింగ్ అధికారి తహసీల్దార్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భవననిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో మేడే

నవతెలంగాణ-మోతే

ండల పరిధిలోని రావి పహాడ్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో మంగళవారం మే డే నిర్వహించారు ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు ఓ గ్గు సైదులు కార్మికుల సమస్యల గురించి మేడే ప్రాముఖ్యత గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉపాధ్యక్షులు గట్టు శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు నార్ల రంగయ్య కోశాధికారి కంకణాల అంజి సహాయ కార్యదర్శి వీరమల్ల ఈరన్న పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-మోతే

కాంగ్రెస్ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోషి రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు మంగళవారం మండలపరిధిలోని కూడలి,సర్వారం, గోల్‌తండా,బుర్కచర్ల, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రఘువీర్‌రెడ్డి తండ్రి జానారెడ్డి మోతే మండలానికి ఎంతో సేవ చేశారని ఓటర్లకు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముప్పని ఆశా శ్రీకాంత్‌రెడ్డి,జెడ్పీటీసీ పందిళ్ళపల్లి పుల్లారావు,రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మేకల శ్రీను, గురుకృష్ణ,సోమగాని జానకిరాములు,స్థానికులు పాల్గొన్నారు.



అంజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నన్నూరి అంజిరెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం విధితమే.కాగా ఆయన కుమారుడు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డిని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి మంగళవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఎందరో వైద్య విద్యార్థులకు అంజిరెడ్డి పార్థివ దేహం ఉపయోగపడుతుందన్నారు.రానున్న తరంలో డాక్టర్స్ మెరుగైన వైద్య విధానాన్ని నేర్చుకోవడం కోసం వారి పార్థివదేహం ఉపయోగపడుతుందన్నారు.ఈ రకమైన నిర్ణయం తీసుకున్నందుకు వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రజల కోసం జీవితాంతం పోరాటం చేసిన అంజిరెడ్డి తన మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమన్నారు.అతని కుమారుడి లాగా ప్రజలంతా ఆలోచించాలన్నారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై.సైదులు,పి.వెంకటేశం,కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి

కష్టజీవుల హక్కుల కోసం పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం మండలపరిధిలోని గుండెపురి గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు.కార్మికులు, కర్షకుల హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనన్నారు. ఎర్రజెండా పోరాట ఫలితంగా అనేక హక్కులు సాధించుకున్నామన్నారు. కేంద్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీప్రభుత్వం ప్రజలపై అనేక భారాలు మోపిందన్నారు.ఇష్టానుసారం ధరలు పెంచడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం పదేండ్ల కాలంలో రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేక పోయిందని విమర్శించారు. ప్రశ్నించే గొంతులను నొక్కుతూ మేధావులు, ప్రజాసంఘాలనాయకులను,జర్నలిస్టులను, ప్రజాస్వామికవాదులను, అభ్యుదయ వాదులను, హేతువాదులను చంపివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళలకు దేశంలో రక్షణ కరువైందన్నారు.నాడు అర్ధరాత్రి ఆడపిల్ల ఒంటరిగా నడిచినప్పుడే అసలైన స్వాతంత్రం వచ్చిందని ఆనాడు గాంధీ అన్నారని, నేడు పట్టపగలే మహిళలు, విద్యార్థులు నడిచే పరిస్థితి లేదన్నారు. దళితులు, మైనార్టీలు, ఆదివాసులపై దాడులు, హత్యలు అత్యాచారాలు విచ్చలవిడిగా జరుగుతున్న పట్టించుకునేనాథుడే కరువయ్యాడని విమర్శించారు.తమ పార్టీకి 400 సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామని బీజేపీ నాయకులు పదే పదే వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రజలంతా దీనిని గమనించి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.



సీపీఐ(ఎం) 11 కుటుంబాలు చేరిక

ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలపరిధిలోని గుండెపురి గ్రామంలో మేడే సత్తయ్య, బొడ్డు మల్లయ్య నాయకత్వంలో వివిధ పార్టీలకు 11 కుటుంబాలు రాజీనామా చేసి సీపీఐ(ఎం),ప్రజా సంఘాలలో చేరారు.వారికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ఎర్రకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలోకివచ్చిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు.గ్రామంలో పార్టీ బలోపేతం కోసంప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న,జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, వనం సోమయ్య, పార్టీ నాయకులు రాయల రాజకుమార్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి



పోలింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే నోడల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన వివిధ విభాగలకు చెందిన నోడల్ అధికారులతో సమావేశమై పోలింగ్ ముందు, పోలింగ్ రోజున చేపట్టే విధుల పట్ల సమీక్షించారు. భువనగిరి ఆరోరా కాలజీలో, ఆలేరు ఇండోర్ స్టేడియంలో ఏర్పాటయ్యే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో 12 వ తేదీ ఉదయం నుండి 13 వ తేదీ రాత్రి వరకు మెడికల్ శిబిరాలు, అబులెన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో నీడ కోసం టెంట్స్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు మొదలైన కనీస వసతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. పోలింగ్ ముందు రోజు రాత్రి, పోలింగ్ రోజున పోలింగ్ సిబ్బందికి టిఫిన్, భోజనం, వసతులు కల్పించాలని సూచించారు. ఎన్నికల నిబంధనల ప్రకార్థం పోలింగుకు 72 గంటల ముందు నుండి చేయవలసిన పనులను పకడ్బందీగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం'

నవతెలంగాణ-బొమ్మలరామారం

కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ మంగళవారం బొమ్మలరామారం మండలంలోని మార్యాల గ్రామంలో గడపగడప ప్రచారం,హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుతూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఈదులకంటి రాజిరెడ్డి, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ మోకు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్, మాజీ ఉప సర్పంచ్ ముద్దం శ్రీకాంత్ రెడ్డి, నాయకులు, ఈదులకంటి రాజిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేష్, సిఎం, గణేష్, చంద్రారెడ్డి, సురేందర్ రెడ్డి, గోపీ, చక్రి, దినకర్, జమీల్, అలీమ్, తత్తరి అశోక్, వినోద్, మురళి పాల్గొన్నారు.

'దేశంలో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి'

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



దేశంలో కాంగ్రెస్ పార్టీ ఉంటేనే పట్టణాల్లో, గ్రామాలలో అభివృద్ధి సాధ్యం అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామాల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు లోని ప్రీమియర్ ఎక్సప్లోజివ్స్ లిమిటెడ్ కంపెనీలోని ఉద్యోగులను కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి చామాల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాల్సిందిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ అభ్యర్థి చామాల కిరణ్ కుమార్ రెడ్డిలు ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, ఎంపీపీ చీర శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు ఆరే ప్రశాంత్ గౌడ్, సీస మనోహర్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తైక్వాండో క్రీడాకారులకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

ఘట్కేసర్‌లోనీ ఆర్యవైశ్య కన్వెన్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన తైక్వాండో మార్షల్ ఆర్ట్స్‌లోనీ 25 అటాకింగ్ డిఫెన్స్ మూమెంట్స్‌ని పదే నిమిషాలలో 500 మూమెంట్స్ పైగా చేసి తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో జీనియస్ పాఠశాలకు చెందిన భేదే అలేఖ్య, బి వి కే సుహాస్ చోటు సాధించిన విద్యార్థులను భువనగిరి పట్టణ సీఐ కే సురేష్ తైక్వాండో క్రీడాకారులను సన్మానించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ జిల్లా జనరల్ సెక్రెటరీ కొండ్రెడ్డి శ్రీకాంత్, సీనియర్ కోచ్ ఓరుగంటి రవికుమార్, పెండ్యాల వెంకటేష్ , సవిత్ కుమార్ వినోద్ కుమార్ రామకృష్ణ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | మే 08. 2024 | www.navatelangana.com

చామలను అధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ భువనగిరిపార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి దినేష్ కోరారు.మంగళవారం మండలంలోని వెలిమినేడు గ్రామంలో గ్రామశాఖ నాయకులతో మాట్లాడారు. పార్టీ సీనియర్ నాయకులు, యువనాయకులు,ప్రజాప్రతినిధులు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోతూ గ్రామంలో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా ఐకమత్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నర్సింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, సింగిల్ విండో చైర్మెన్ ఏనుగు రఘుమారెడ్డి, మాజీ సర్పంచ్ దేశబైన మల్లమ్మ పాపయ్య మాజీ అధ్యక్షులు బొంతల అంజిరెడ్డి, కొంపెల్లివెంకట్‌రెడ్డి, చీమల వీరేశంయాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, చిరుగోని శ్రీశైలం, కాటం సత్తయ్య, ఏనుగుపద్మారెడ్డి, మల్లేష్, అంశాల సత్యనారాయణ, అంశాల శ్రవణ్, నర్సింహ, బైకాండస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ధనబలం, ప్రజాబలం మధ్య పోటీ

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్

నవతెలంగాణ-తుర్కపల్లి

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని, ఈ ఎన్నిక ధన బలం ప్రజాబలం మధ్య భువనగిరిలో పోటీ జరుగుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. మండలంలోని గోపాలపూర్, కొండాపూర్, తిరుమలాపూర్, గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే పేద ప్రజలకు అండగా ఉండి పేద ప్రజల న్యాయం కోసం పోరాడే ఎర్రజెండా పక్షాన నిలిచి ప్రజలు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొక్కొండ లింగయ్య గడ్డమీద నరసింహ తుటి వెంకటేశం దేవరకొండ రాజు నారం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ బస్సు యాత్రతో కాంగ్రెస్,బీజేపీలో వణుకు

- రైతుబంధు వచ్చిందంటే కేసీఆర్ భయమే
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



కేసీఆర్ బస్సుయాత్రతో కాంగ్రెస్, బీజేపీల్లో వణుకు మొదలైందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.నల్గొండ, ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల బి ఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా మంగళవారం నల్గొండ పట్టణంలోని లక్ష్మీగార్డెన్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.కేసీఆర్ పని అయిపొయిందనుకున్న వాళ్ళు అందరూ ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే నాయకులు భయపడి పోతున్నారని తెలిపారు. జరుగుతున్న పరిణామాలే కేసీఆర్‌కు ఎందుకు ఓటు వేయాలో స్పష్టం చేస్తున్నాయని తెలిపారు.నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేయర్ ఎంబీ చేతిలోకి ఎలా పోయిందో ఆలోచించాలని పేర్కొన్నారు.నల్లగొండలో లక్ష మందితో మీటింగ్ పెట్టి కేసీఆర్ గర్జిస్తే అసెంబ్లీ లో తీర్మానం చేయక తప్పలేదన్నారు.గోదావరి తీసుకెళ్లి కావేరిలో కలిపే కుట్రలు మోడీ నేతృత్వంలో మొదలయ్యాయని మండిపడ్డారు.కాంగ్రెస్, బీజేపీలు పక్క రాష్ట్రాల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తాయని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డిని గెలిపించేందుకు మోడీ సహకరించాడని,ఎంపీ ఎన్నికల్లో మోడీని గెలిపించేందుకు రేవంత్‌రెడ్డి కంకణం కట్టుకున్నాడని ఎద్దేవా చేశారు.అందుకే బీఆర్ఎస్ గెలుపును అడ్డుకోవడానికి ఇద్దరూ ఒక్కటై కదులుతున్నారన్నారు.మైనారిటీలను ఓట్ల కోసమే కాంగ్రెస్ వాడుకుంటుందని తెలిపారు.జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ స్థానం ఎప్పుడైనా బీఆర్ఎస్‌దేనన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సభలు వెలవెలబోతునాయన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు చైతన్యానికి నిదర్శనం అన్నారు.నాకు టికెట్ ఇచ్చిన కేసీఆర్‌కు, పార్టీ పెద్దలందరికి ధన్యవాదాలు తెలిపారు. .నేను ఒక విజన్ కోసం.. మాట్లాడుతా.. నా పోరాటం ప్రజల కోసమే. ఏదీ చేసినా ప్రజల పక్షానే ఉంటా అని తెలిపారు.కాంగ్రెస్ అభ్యర్థికి చావుదెబ్బ తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు తత మధు, సత్యవతి రాథోడ్, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, రవీందర్ కుమార్ నాయక్, చిరుమర్తిలింగయ్య, నోముల భగత్‌కుమార్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, గొంగిడి సునీత, బొల్లం మల్లయ్యయాదవ్,భాస్కరరావు, గాదరి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలపై నిర్లక్ష్యపు నీడ



- అగ్నికి ఆహుతవుతున్న హరితహారం మొక్కలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అధికారుల నిర్లక్ష్యంతో హరితహారం మొక్కలు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. ప్రతి ఏటా హరిత లక్ష్యం మేరకు హరితహారం మొక్కలు నాటిస్తున్న అధికారులు వాటి సంరక్షణ మాత్రం గాలికి వదిలేస్తున్నారు.అవెన్యూ ప్లాంటేషన్ పేరుతో ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్లకు ఇరువైపులా వేల సంఖ్యలలో మొక్కలు నాటుతున్నారు.కానీ వాటి సంరక్షణ బాధ్యతలు మాత్రం పట్టించుకోవడం లేదు.రోడ్డుకు ఇరువైపులా గడ్డి ఏపుగా పెరగడం, వేసవిలో గడ్డి ఎండిపోవడం, గుర్తు తెలియని వ్యక్తులు గడ్డికి నిప్పు పెడుతుండడంతో హరితహారం మొక్కలు, చెట్లు కూడా ఖాళీ బూడిదవుతున్నాయి. ప్రతియేటా ఇదే జరుగుతున్నా కానీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇటీవల మండలంలోని దూపహాడ్ గ్రామ పంచాయితీ పరిధిలో ఆర్అండ్‌బీ రహదారికి ఇరువైపులా ఉన్న మొక్కలు కాలిపోతున్న దృశ్యం కనిపించింది. అదేవిధంగా మండలంలోని చాలా గ్రామాల్లో ఇలాంటి పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. ఇలా ప్రతి సంవత్సరం జరుగుతున్నా అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. మరికొన్ని గ్రామాలలో చెట్లకు నీళ్ల పెట్టకపోవడంతో చెట్లు ఎండవేడికి ఎండిపోతున్నాయి. హరితహారం చెట్ల సంరక్షణ బాధ్యతను పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చేయడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జానారెడ్డి నగర్ నుండి ఆర్ అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా లింగాల ఎక్స్‌రోడ్డు వరకు మండల వ్యాప్తంగా అవెన్యూ ప్లాంటేషన్‌లో వేల సంఖ్యలో హరితహారం మొక్కలు నాటితే వందల సంఖ్యలో మొక్కలు బతకలేదని నాటిన మొక్కలు అవెన్యూ ప్లాంటేషన్ నిర్వహణపై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రతి ఏటా వేల మొక్కలునాటుతున్నా ఎన్ని మొక్కలు బతికాయని అధికారులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.కొన్ని గ్రామాల్లో మొక్కలు ఎండిపోతుంటే కాలిపోతుంటే ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని, ప్రభుత్వానికి ప్రజలు పన్నుల రూపంలో సొమ్ము చెల్లిస్తేనే ప్రభుత్వ అధికారులు జీతాలు తీసుకుంటున్నా ఆయాశాఖల అధికారులు తమ విధులను ఎందుకు సక్రమంగా నిర్వహించరని ప్రశ్నిస్తున్నారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది పైన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా జిల్లా అధికారులు స్పందించి హరితహారం మొక్కలు ఎండిపోకుండా కాలిపోకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలి

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ-మోత్కూర్

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డినీ గెలిపించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మంగళవారం మోత్కూరు మండలంలోని ముషిపట్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన చామల కిరణ్ కుమార్ రెడ్డికి గెలుపు కొరకు ప్రతి ఒక్కరు సహకరించి ఓటు వేయాలని అన్నారు. అనంతరం మండలంలోని అనాజిపురం గ్రామం నుండి గోరుపల్లి సంతోష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం,భీమ గాని నరసయ్య,కొల్లు రామచంద్రు,వరికుప్పల రాములు,వరి కుప్పల వెంకన్న, బీ ఆర్ ఎస్ కు పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వంగల సత్యనారాయణ గారు, పట్టణ అధ్యక్షులు రామచంద్రు గౌడ్, మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని వ్యతిరేకించే పార్టీలను ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించి, నిర్వీర్యం చేసే పార్టీలను ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు.చండూరు మండలపరిధిలోని కొండాపురం గ్రామంలో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిఎండి. జహంగీర్ గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పేర ప్రజలపై అధికపన్నులుమోపిందని, ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు.పెట్టుబడిదారులకు దేశ సంపద దోచి పెట్టినమోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. దేశంలోని సమతుల్యత లేని అభివృద్ధిని మోడీ చేస్తున్నారని,దక్షిణ భారతదేశంలోనిధులు కేటాయింపులు,నీటి కేటాయింపులు,ప్రాజెక్టుల నిర్మాణం,రైలు మార్గాల నిర్మాణం లేదని తెలిపారు. మోడీ ప్రభుత్వంరాజ్యాంగానికి విరుద్ధంగా పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్,కొత్తపల్లి నర్సింహ, ఈరటి వెంకన్న, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తాం

- అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ధాన్యం మొత్తం కొంటాం రైతులు అధైర్య పడొద్దని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి. బెన్ షాలోమ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా జరుగుతున్నాయని, అదే విధంగా ఇప్పటివరకు ఒక లక్షా 75 వేల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు చేస్తున్నామని, రానున్న రోజుల్లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తామని తెలిపారు. మిల్లు పాయింట్ వద్ద దిగుమతి సమస్యను అధిగమించడానికి సమీప జిల్లాలకు కూడా ధాన్యం రవాణా జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో అకాల వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచనలు చేసినందున, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తమ సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని, బస్తాలను టార్పాలిన్ లతో కప్పి ఉంచేలా చర్యలు తీసుకోవాలని రైతాంగాన్ని కోరారు.

ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొలనుపాక, రాఘవపురంతో పాటు పలు గ్రామాలలో, ఆలేరు పట్టణంలో మంగళవారం ఉరుములు, మెరుపులు ఈదురు గాలులు రాళ్లతో కూడిన వర్షం పడింది. గాలులు వేగంగా వీయడంతో విద్యుత్కు అంతరాయం ఏర్పడింది విద్యుత్ అధికారులు విద్యుత్తు నిలిపివేశారు. గత రెండు నెలల నుండి ఎండలు మండుతూ ఉక్కపోతతో విలవిలలాడిన ప్రజలు, ఒకసారిగా వాతావరణం చాలా చల్లపడడంతో ఊపిరి పీల్చుకున్నారు. సాయంత్రం నాలుగున్నర గంటల నుండి ఈదురు గాలులు వీచడం ప్రారంభమయ్యాయి. దాదాపు గంటపాటు వర్షం కురిసింది. వర్షం కురుస్తుండడంతో జాతీయ రహదారిపై పట్టణంలోని మెయిన్ రోడ్డుపై ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. మండలంలోని పలు గ్రామాలలో మామిడి తోటలలో మామిడి కాయలు రాలిపడ్డాయి. వాతావరణం అంతా ఒక్కసారిగా చల్లబడడంతో ప్రజలు, రైతులు, కూలీలు హర్షం వ్యక్తం చేశారు.



ఇండియా కూటమి అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

దేశంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఎన్నికలలో ప్రజా వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుటకై సీపీఐ(ఎం) ఇండియా కూటమిలో భాగంగా నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గా సభ్యులు పాలడుగు నాగార్జున కోరారు.మంగళవారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అన్నారం, వెలుగుపల్లి, ముశంపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మోడీ పదేండ్లపాలనలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, దేశ సంపద దోపిడీదారులకు కట్టబెట్టారని విమర్శించారు. రైతుల వ్యతిరేకంగా చట్టాలు తెచ్చిన మోడీ కార్మికులను అణగదొక్కే ప్రయత్నం చేశారని విమర్శించారు. మోడీ మళ్ళీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని తొలగించి రిజర్వేషన్లను రద్దు చేసే ప్రమాదం ఉందన్నారు.సీపీఐ(ఎం) శ్రేణులు గ్రామగ్రామాన విస్తృతంగా పర్యటించి నల్లగొండ పార్లమెంట్ పరిధిలో కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, దొండకృష్ణారెడ్డి, జిల్లా అంజయ్య, బొల్లు రవీందర్, మానుపాటి ఎల్లయ్య, గోలి నర్సింహ,మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ జూలకంటి వెంకట్‌రెడ్డి, వీరయ్య, రాములు, కొత్త అంజయ్య,చారి, తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేసేందుకు 12 గుర్తింపు కార్డులు అవసరం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలో ఓటరు గుర్తింపు కార్డుతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని గుర్తుగా చూపించి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం అనువర్తించిన గుర్తింపు కార్డులలో ఆధార్ కార్డు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు, లేదా పోస్ట్ ఆఫీస్‌లు ఫొటో సహా జారీ చేసిన పాస్ బుక్, కేంద్ర కార్మిక శాఖ ద్వారా జారీ చేయబడిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, ఆర్బిఐ ఎన్‌పీఆర్ కింద జారీ చేసిన స్మార్ట్ కార్డు, ఇండియన్ పాస్‌పోర్ట్, ఫొటో కలిగిన పెన్షన్ డాక్యుమెంటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పబ్లిక్ సెక్టార్ అండ్ టేకింగ్ సంస్థలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు వారి ఉద్యోగులకు జారీచేసిన ఫోటో గుర్తింపు కార్డు, ఎంపీ ,ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీలకు జారీచేసిన అధికారిక గుర్తింపు కార్డు, కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ జారీచేసిన యూనిక్ వికలాంగకార్డులలో ఏదో ఒకదానిని గుర్తింపుగా చూయించి ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

'బీజేపీ కార్పొరేట్, మతతత్వ శక్తుల్ని ఓడించాలి'

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



పార్లమెంట్ ఎన్నికల్లో కార్పొరేట్ మత తత్వ బీజేపీని ఓడించాలని సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ధోబివాడ, కామునికంత, ఆజాద్ రోడ్, బ్రాహ్మణవాడ, రెడ్డి వాడ, మీనా నగర్ ఏరియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించమని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 82 శాతానికిపైగా మహిళా కార్మికులు అసంఘటిత రంగంలో ఉన్నారనిన్నారు. కార్మికవర్గ ప్రధాన సమస్యలు పరిష్కారం కావాలంటే బీజేపీ అనుసరిస్తున్న ప్రజా కార్మికవ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వనం రాజు, బందెల ఎల్లయ్య, చింతల శివ, అంజయ్య, లక్ష్మ య్యమారన్న, మల్లేష్, అజయ్ బాబు, రెడ్డి మల్లేష్, రఘు,నర్సమ్మ, అజయ్ పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎం) బైక్ ర్యాలీని జయప్రదం చేయండి



- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోరుతూ నేడు పోచంపల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించే బైక్ ర్యాలిని జయప్రధం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్ అన్నారు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వచ్ఛమైన రాజకీయాలు ఉండాలంటే ప్రజల కోసం కార్మికుల హక్కుల కోసం నిక్కచ్చిగా నిలబడి పోరాటం చేసే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పాగిల్ల లింగారెడ్డి మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, కోట రామచంద్ర రెడ్డి, మంచాల మధు సిపిఎం నాయకులు కోడెం రమణ, ఎలగేటి రాజశేఖర్, గురిజాల శ్రీధర్, పట్టణ నాయకులు దుబ్బాక జగన్, కుంభం జనార్ధన్. సోమయ్య పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాల నాయకున్ని గెలిపించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



ప్రజా ఉద్యమాల నాయకుడు ఎండి జహంగీర్‌ను గెలిపించాలని మంగళవారం చిన్నకొండూరు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల సుదర్శన్ మండల కమిటీ సభ్యులు చింతల యాదయ్య మేడ్చల్ జిల్లా సిపిఎం కమిటీ సభ్యులు గడగోట్టి జంగయ్య తూర్పునూరి జంగయ్య చీమకండ్ల శ్రీరాములు,జింకల యాదయ్య నత్తి నరేష్,పద్మ భాస్కర్ నాగమణి యాదగిరి అనిత చిలువేరి కృష్ణ స్వామి నరసింహ ఎలక రాజు యాదగిరి పాల్గొన్నారు.

మామిడి రైతు కంటనీరు



- గాలి బీభత్సానికి నేల రాలిన మామిడి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఆదివారం సాయంత్రం నుండి వీస్తున్న ఈదురుగాలుల బీభత్సానికి మామిడి రైతు కంట కన్నీరు మిగిలింది. మండలవ్యాప్తంగా ఉన్న మామిడితోటలు చేతికి వచ్చే సమయంలో ఈదురు గాలులతో మామిడి కాయలు రాలి పడిపోవడంతో తీవ్రంగా నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని లింగాల, దూపహాడ్, అనంతారం గ్రామాలలో అన్నదాతలు రాలిన మామిడి కాయలను కుప్పలుగా పోసి లబోదిబోమంటున్నారు.పంట చేతికొచ్చే సమయంలో ఈ విధంగా అవడంతో పెట్టుబడి కూడా వచ్చే విధంగా లేదని తీవ్ర మనోవేదనకు గురువుతున్నారు. చేతికొచ్చిన పంట కళ్ల ముందే గాలి దుమారానికి నేల రాలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఇకనైనా సంబందిత అధికారులు మామిడి తోటలను సందర్శించి నష్ట పరిహారం అంచనా వేసి తమకు నష్ట పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.



సుమారు రూ.3 లక్షల నష్టం వాటిల్లింది
కేసిరెడ్డి రాంకోటిరెడ్డి

ఐదెకరాల్లో మామిడి పంట సాగు చేశాను. ఈదురు గాలులతో పంట పూర్తిగా రాలి సుమారు రూ. 3లక్షల నష్టం వాటిల్లింది. ప్రభుత్వ అధికారులు నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలి.

10 న నకిరేకల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక



నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపు కోసం ఈ నెల 10న నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి ఏఐసీసీ ఇన్‌చార్జి మల్లికార్జున్ ఖర్గే, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి రానున్నారు. మంగళవారం ఎమ్మెల్యే వేముల వీరేశం సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

జిల్లాలో తేలికపాటి వర్షాలు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున, సాయంత్రం చినుకులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసాయి. ఉరుములు మెరుపులు, గాలి దుమారాలతో వర్షం కురిసింది. దీంతో విద్యుత్ సరఫరాకు పలు గ్రామాలలో అంతరాయం కలిగింది. వాతావరణం లో మూడు నుండి ఐదు శాతం వరకు ఎండ తీవ్రత తగ్గింది. ఐకెపి కేంద్రాల వద్ద ధాన్యము నిలువల వద్ద కప్పిన ప్లాస్టిక్ కవర్లు కొట్టుకపోయాయి.